## నేటి కందం- నేటికి అందం



ఊహల కందని కరణిన
మాహాత్ముండగు ప్రధాని మంచితనముతో
బీహారుకు పలు రైళ్ళను
వాహిత మైనను యొసంగె ప్రజలు హసింపన్ !!

బీహారు లో ప్రధాని పర్యటించి పలు వందేభారత్ రైళ్లను ప్రారంభించారు



-రాధశ్రీ
సెల్:9494481210

# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

చురక

రాష్ట్రాలు విడిపోయిన
రగులుతుంది నీటి తగువు
ప్రాజెక్టుల జట్టు కేంద్రం
పట్టుకుంది బలే బిగువు
పరిష్కారం ఎన్నాళ్లని
ప్రక్కనింకా పెడుతుంటరు
ప్రజల మధ్య అస్తిత్వం
పగల వెన్ను తడుతుంటరు



-వేల్పుల నారాయణ
9440433475

హైదరాబాద్ శనివారం 19-7-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-50 001. సంపుటి :31 సంచిక:258 పేజీలు:6 వెల: రూ.1/-


## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్.. ఆరుగురు మావోయిస్టులు మృతి

నారాయణ్‌పూర్ జులై 18: ఛత్తీస్‌గఢ్ లోని నారాయణ్‌పూర్ జిల్లాలో మావోయిస్టుల కు, భద్రతాబలగాల కు మధ్య ఎదురు కాల్పులు జరుగుతున్నాయి. ఈ కాల్పుల్లో ఇప్పటికే ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారు. సంబంధి త పోలీస్ అధికారులు ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించారు.

## హైదరాబాద్‌లో కుంభవృష్టి..



హైదరాబాద్, జులై 18: ఉదయం నుంచి ఎండతో ఉక్కిరిబిక్కిరి అయిన ప్రజలపై వరుణ దేవుడు కరుణించాడు.. నేటి సాయంత్రం ఒక్కసారిగా హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో వర్షం దంచికొట్టింది. ఫిల్మ్ నగర్ మణికొండ బంజారా హిల్స్, జూబ్లీహిల్స్ , పంజాగుట్ట, అమీర్ పేట్, ఖైరతాబాద్, లక్డీ కాపూల్ ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. వర్షం దెబ్బకు రోడ్లన్నీ జలమయమయ్యాయి.

ఆఫీస్‌లు ముగించుకుని సాయంత్రం ఇళ్లకు వెళుతున్న ఉద్యోగులు ట్రాఫిక్‌లో చిక్కుకుపోయి నానాయాతన పడ్డారు.

శేరిలింగంపల్లి, చందానగర్, మియాపూర్ ప్రాంతాలలో కూడా వర్షం కురిసింది. కేబీఆర్ పార్క్, పరిసర ప్రాంతాల్లో వర్షం దంచికొట్టడంతో ఫుల్ ట్రాఫిక్ జాం అయింది. వాయుగుండం కారణంగా తెలంగాణకు వాతావరణ శాఖ వర్ష సూచన చేసింది. గురు, శుక్ర, శనివారం.. ఈ మూడు రోజులు రాష్ట్రంలోని పలు జిల్లాలకు భారీ వర్ష సూచన చేసింది.

హైదరాబాద్, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, మహబూబ్ నగర్, మేడ్చల్ మల్కాజిగిరి, ములుగు, నాగర్ కర్నూల్, పెద్దపల్లి, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని కూడా తెలిపింది. జనగాం, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలకు మోస్తారు వర్ష సూచన చేసింది.

## బాసర అమ్మవారిని దర్శించుకున్న మంత్రి శ్రీధర్ బాబు



నిర్మల్, జులై 18:రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారి సన్నిధికి వచ్చిన మంత్రికి ఆలయ అర్చకులు, అధికారులు వేద మంత్రోచ్చారణల నడుమ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం అర్చకులు మంత్రికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అలాగే మహంకాళి, దత్తాత్రేయ స్వామిని మంత్రి దర్శించుకున్నారు. అనంతరం వసతి గృహంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంత్రికి నిర్మల్ పెయింటింగ్స్ చిత్రపటం బహూకరించారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 42 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు




హైదరాబాద్, జులై 18:కంటి సమస్యతో బాధపడుతున్న పలువురికి లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని ఆధ్వర్యంలో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించారు. గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని ఆర్యవైశ్య భవన్ లో రేకుర్తి కంటి దవాఖాన సౌజన్యంతో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.

దాదాపు 102 మందికి కంటి వైద్య పరీక్షలు చేయగా వీరిలో 42 మంది తీవ్రమైన కంటి సమస్యతో బాధపడుతున్నారని గుర్తించి వారిని ప్రత్యేక బస్సులో కరీంనగర్ కు సొంత ఖర్చులతో తీసుకవెళ్లి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించి అద్దాలను అందజేశారు.

## ఇన్‌హౌజ్ కమిటీ ఇచ్చిన నివేదికపై సవాల్.. సుప్రీంకోర్టును ఆశ్రయించిన జస్టిస్ యశ్వంత్ వర్మ

న్యూఢిల్లీ జూలై 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ఢిల్లీలోని తన ఇంట్లో భారీగా నోట్ల కట్టలను గుర్తించిన కేసులో .. అలహాబాద్ హైకోర్టు జస్టిస్ యశ్వంత్ వర్మ ఇవాళ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఇన్‌హౌజ్ కమిటీ ఇచ్చిన నివేదికను ఆయన సవాల్ చేశారు. ఢిల్లీ హైకోర్టు జడ్జిగా పనిచేస్తున్న సమయంలో మార్చి 14వ తేదీన అతని ఇంటిలో భారీగా నోట్ల కట్టలు బయటపడిన వచ్చిన విషయం తెలిసిందే. పంజాబ్, హర్యా హైకోర్టు చీఫ్ జస్టిస్ శీల్ నాగు, హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ జీఎస్ సంధవాలియా, కర్నాటక హైకోర్టు జస్టిస్ అను శివరామన్‌తో కూడిన కమిటీ ఓ నివేదికను మే 4వ తేదీన రిలీజ్ చేసింది.జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంటి స్టోర్‌రూమ్‌లో క్యాష్ ఉన్నట్లు ఆ కమిటీ పేర్కొన్నది. ఆ రిపోర్టు ఆధారంగా వర్మను తొలగించాలని అప్పటి సీజేఐ సంజీవ్ ఖన్నా మే 8వ తేదీన రాష్ట్రపతి, ప్రధానిని కోరారు. తనను తొలగించాలని జస్టిస్ ఖన్నా చేసిన ప్రతిపాదన రాజ్యాంగ వ్యతిరేకమని జస్టిస్ వర్మ తన పిటీషన్‌లో తెలిపారు. జడ్జీలపై జరిగిన ఇన్‌హౌజ్ దర్యాప్తు తీరును జస్టిస్ వర్మ ప్రశ్నించారు. సమాంతర రాజ్యాంగ వ్యవస్థను క్రియేట్ చేసి విచారణ సాగించినట్లు జస్టిస్ వర్మ ఆరోపించారు. 1968 జడ్జీల రక్షణ చట్టం ప్రకారం ఇన్‌హౌజ్ దర్యాప్తు జరగలేదని ఆయన పేర్కొన్నారు.అధికారిక ఫిర్యాదు లేకుండానే విచారణ చేపట్టడం అక్రమమని ఆయన అన్నారు. ఎటువంటి ఆధారాలు లేకుండానే తనపై ఆరోపణలు చేసినట్లు చెప్పారు. జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో మార్చి 14వ తేదీ రాత్రి 11.35 నిమిషాలకు అగ్నిప్రమాదం జరిగింది. అప్పుడు ఆయన ఢిల్లీ హైకోర్టు జడ్జీగా ఉన్నారు. ఆయన స్టోర్‌రూమ్‌లో జరిగిన అగ్నిప్రమాదాన్ని ఆర్పేందుకు ఫైరింజన్లు అక్కడకు చేరుకున్నాయి. 15 నిమిషాల్లోనే ఆ మంటల్ని ఆర్పేశారు. అయితే ఆ స్టోర్‌రూమ్ నుంచి గుర్తు తెలియని నగదును రికవరీ చేశారు.మంటల్లో కాలిపోతున్న నోట్ల కట్టలకు చెందిన ఓ వీడియో కూడా బయటకు వచ్చింది. దీంతో జస్టిస్ యశ్వంత్ వర్మ అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి . ఆరోపణల నేపథ్యంలో జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేశారు.

## నీటి వనరులను సద్వినియోగం చేసుకుంటూ విద్యుత్ ఉత్పత్తి : డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

నల్గొండ, జులై 18:రాష్ట్రంలోని జల వనరులను సద్వినియోగం చేసుకుంటూ, జల విద్యుత్ కేంద్రాల్లో అన్ని యూనిట్లను ఉపయోగంలోకి తీసుకువస్తూ డిమాండ్‌కు తగినట్టుగా విద్యుత్ ఉత్పత్తి చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇందన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. నాగార్జున సాగర్ డ్యాం ప్రధాన జల విద్యుత్ కేంద్రంను శుక్రవారం ఆయన సందర్శించారు. అనంతరం జల విద్యుత్ కేంద్రంలోని సమావేశ మందిరంలో రాష్ట్రంలోని జల విద్యుత్ ప్రాజెక్టులపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని జల విద్యుత్ ప్రాజెక్టులలో ఉపయోగంలో లేని యూనిట్లను ఉపయోగంలోకి తేవాలన్నారు. విద్యుత్ ఉత్పత్తిలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదన్నారు. చేపట్టవలసిన పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు కార్యాచరణపై క్యాలెండర్‌ను రూపొందించి దాని ప్రకారం పనులను చేపట్టాలన్నారు.

నూతన సాంకేతికతో పురోగమించాలని, దానికి తగిన విధంగా



మిషనరీ, సిబ్బందిని సిద్ధం చేయాలన్నారు. ప్రతి ఏటా విద్యుత్ వినియోగ డిమాండ్ పెరుగుతుందని, సంవత్సర కాలంలో 2 వేల మెగావాట్ల విద్యుత్ డిమాండ్ పెరిగిందన్నారు. డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని విద్యుత్‌ను సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సిబ్బందికి నూతన సాంకేతికతపై శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ప్రపంచం పునరుత్పాదక శక్తి వైపు వెళ్తున్న దృష్ట్యా దానిపై దృష్టి సారించాలన్నారు. గడిచిన సంవత్సర కాలంలో జెన్‌కో సిబ్బంది పద్ధతి ప్రకారం పనిచేయడం వల్ల ఎలాంటి బ్రేక్ డౌన్లు, విద్యుత్ కోతలు లేకుండా విద్యుత్‌ను అందించగలిగామన్నారు. ఇందుకు గాను ఆయ శాఖలోని అధికారులు, సిబ్బందిని అభినందించారు.

ప్రతిదీ విద్యుత్ పైన ఆధారపడి ఉందని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సమీక్ష సమావేశంలో రాష్ట్ర జెన్‌కో సీఎండీ డాక్టర్ హరీశ్ వివిధ ప్రాజెక్టుల వివరాలను వివరించారు. అనంతరం హిల్ కాలనీలోని బుద్ధవనంను డిప్యూటీ సీఎం సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, ఎమ్మెల్యేలు జైవీర్‌రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, బాలునాయక్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్లు శ్రీనివాస్, నారాయణ అమిత్, హైడల్ డైరెక్టర్ బాలరాజు, సీఈలు మంగే శ్‌కుమార్, నారాయణ, ఎస్ఈలు పాల్గొన్నారు.

## ప్రజలే తమ ఆస్తులు కాపాడుకోవాలి.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ పిలుపు

హైదరాబాద్, జులై 18:ఆక్రమణదారులకు చిక్కకుండా ప్రజలే తమ ఆస్తులను పరిరక్షించుకోవాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పిలుపునిచ్చారు. హైడ్రా తొలి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ అంబర్ పేటలోని బతుకమ్మకుంట వద్ద విద్యార్థులు, స్థానికులతో కలిసి నేడు పెద్దఎత్తున మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, కాంగ్రెస్ నేత వి. హనుమంతరావుతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. వారందరితో నీటి వనరుల పరిరక్షణపై రంగనాథ్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ ఏడాది సెప్టెంబర్ లో బతుకమ్మ సంబురాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇక్కడి నుంచే ప్రారంభిస్తారని తెలిపిన రంగనాథ్.. అందుకు అనుగుణంగా బతుకమ్మకుంటను పూర్తిస్థాయిలో తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు.

ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. “ఏడాదిలో హైడ్రాకు ఎన్నో మంచి, చెడు అనుభవాలు ఎదురయ్యాయి. విపత్తుల నిర్వహణకు సంబంధించి పక్కా ప్రణాళికతో హైడ్రా పనిచేస్తుంది. ఏడాదిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాం. హైడ్రా పరిరక్షించిన స్థలాల విలువ దాదాపు రూ.30 వేల కోట్లపైనే ఉంటుంది.



### -పేదలను అడ్డం పెట్టుకుని పెద్దలే ఆక్రమిస్తున్నారు
### -హైడ్రా తొలి వార్షికోత్సవంలో రంగనాథ్
### -ఏడాదిలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నాం .
### -రూ.30 వేల విలువైన భూములను ఏడాదిలో కాపాడాం

ఆరు చెరువులను పునరుద్ధరిస్తున్నాం, వాటి విస్తీర్ణం రెట్టింపు స్థాయిలో పెరిగింది. రహదారులపై, మూసీలో వృథాగా పోయే నీటిని చెరువుల్లోకి మళ్లిస్తున్నాం. ఆక్రమణలకు గురైన చెరువులు, కుంటలు, నాలాలను పరిరక్షిస్తున్నాం. న్యాయపరమైన సవాళ్లను కూడా అధిగమిస్తూ భూములను కాపాడుతున్నాం. కూల్చడమే కాదు నిర్మాణం చేయాలనేది సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్ష. రాబోయే రోజుల్లో పెద్ద సంఖ్యలో చెరువులను హైడ్రా అభివృద్ధి చేస్తుంది. చెరువులు, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించాలంటే ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తున్నారు. ఆక్రమణలను నివారించడంతో పాటు.. హైడ్రా రాకముందు నిర్మించుకున్న ఇళ్లకు మినహాయింపు ఇచ్చాం. ప్రభుత్వం హైడ్రాకు ఒక నిర్దిష్టమైన విధానాన్ని సూచించింది. సుప్రీంకోర్టు ఉత్తర్వులకు అనుగుణంగానే హైడ్రా పనిచేస్తుంది. ఆక్రమణల వెనుక చాలా మంది పెద్దవాళ్లు ఉంటారు. వాళ్లు తప్పించుకోవడానికి పేదలను బుల్డోజర్ల ముందు పెడుతున్నారు. పేదవాళ్ల మీద హైడ్రా పగబట్టిందని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయిస్తున్నారు. రూ. 30-40 కోట్ల పార్క్ స్థలాన్ని ఆక్రమించే ధైర్యం పేదవాళ్లకు ఉంటుందా. హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మూసీకి సంబంధం లేకున్నా హైడ్రాకు ముడిపెట్టారని చెప్పారు రంగనాథ్

ఒవైసీ కళాశాల విషయంలో మా నిర్ణయాన్ని స్పష్టంగా చెప్పాం. హైడ్రా ఒక సామాజిక కోణంలో పనిచేస్తుంది. ఒవైసీ కళాశాల 2015-16లో నిర్మించారు. కళాశాల ఉన్న చెరువు ప్రాంతానికి 2016లో ప్రాథమిక నోటిఫికేషన్ ఇచ్చారు. సల్కం చెరువుకు తుది నోటిఫికేషన్ ఇంకా ఇవ్వలేదు. నగరంలోని 80 శాతం చెరువులకు తుది నోటిఫికేషన్ ఇంకా జారీ చేయలేదు. 140 చెరువులకు మాత్రమే తుది నోటిఫికేషన్ ఇచ్చారు. 540 చెరువులకు పదేళ్ల కిందట ప్రాథమిక నోటిఫికేషన్ మాత్రమే ఇచ్చారు. సల్కం చెరువు నోటిఫికేషన్ ప్రాసెస్లో ఉండగా ఎవరికి వారు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. అనధికారిక నిర్మాణాలను తప్పకుండా తొలగిస్తాం.ఒవైసీ కళాశాలపైనే పదే పదే ఎందుకు ప్రశ్నిస్తున్నారు. ఆ కళాశాలపై ఎందుకు అంత ఆసక్తి? ఏ వర్గం కళాశాల అయినా ఒకటే రూల్ వర్తిస్తుంది. సామాజిక కోణంలో కూడా ఆలోచించాలి. హైడ్రా ఏడాది కిందట వచ్చిన సంస్థ.. అంతకుముందు కట్టిన వాటికి కూడా ఒకటే రూల్ ఉండాలనేది సరైన పద్ధతి కాదు” అని కమిషనర్ రంగనాథ్ అన్నారు.

## టీఎస్ జేయూ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా రజిత

వరంగల్, జులై 18: టీఎస్ జేయూ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా జనగామ జిల్లా బచ్చన్నపేటకు చెందిన జర్నలిస్ట్ పోచంపల్లి రజిత ఎన్నికయ్యారు. ములుగు జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో జనగామ జిల్లా అధ్యక్షుడు ఉప్పలంచి నరేందర్ ప్రతిపాదన మేరకు రాష్ట్ర అధ్యక్షుడు నారగోని పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆమె ఎన్నికను ప్రకటించారు. రజితతో పాటు మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వరంగల్‌కు చెందిన జర్నలిస్ట్ తాటికొండ రజనిని ఎన్నుకున్నారు.

అలాగే టీఎస్ జెయూ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మాట్ల సంపత్, కార్యవర్గ సభ్యులుగా గంద్రాతి విజయాకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రజిత మాట్లాడుతూ తనపై నమ్మకం అప్పగించి బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని, సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్ యుజె (ఐ) జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీలు పావుశెట్టి శ్రీనివాస్, నాగపురి నాగరాజ్, అన్ని జిల్లాలకు చెందిన అధ్యక్ష, కార్యదర్శులు, జర్నలిస్ట్ నేతలు పాల్గొన్నారు.

## గుండెపోటుతో డీఎస్పీ మృతి..
### -పోలీస్ శాఖలో తీవ్ర విషాదం

కరీంనగర్, జులై 18: సీనియర్ పోలీస్ అధికారి డీఎస్పీ మహేష్ గుండెపోటుతో శుక్రవారం ఉదయం హఠాన్మరణం చెందారు. కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ కాలేజీలో డీఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్న మహేష్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు.

శుక్రవారం ఉదయం విధులకు హుజూరాబాద్ నుండి కరీంనగర్ వెళ్తున్న క్రమంలో ఆకస్మాత్తుగా గుండెపోటు రావడంతో అపస్మారక స్థితికి చేరుకున్నారు. వెంటనే హుజూరాబాద్ ఆసుపత్రికి తరలించినా, డాక్టర్లు సీపీఆర్ చేసి ఒక గంటకు పైగా ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. అప్పటికే మహేష్ మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు.

మహేష్ 1995 బ్యాచ్‌కు చెందినవారు. ఆయన భార్య మాధవి హుజూరాబాద్ ఏసీపీగా పనిచేస్తున్నారు. మహేష్ ఆకస్మిక మరణ వార్తతో హుజూరాబాద్ తో పాటు కరీంనగర్ ప్రాంతాల్లో పోలీస్ వర్గాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

## సిద్దిపేటలో మీడియా అకాడమీ శిక్షణా తరగతులు







సిద్దిపేట, జులై18: జిల్లా కేంద్రమైన సిద్దిపేటలోని విపంచి ఆడిటోరియంలో, శుక్రవారం నాడు తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు విజయవంతంగా ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమాన్ని అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించగా, కార్యక్రమానికి అతిథులుగా స్థానిక శాసన సభ్యులు, మాజీ మంత్రి టి. హరీష్ రావు, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ, స్థానిక ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వర్ రావులు పాల్గొన్నారు.శిక్షణ తరగతుల కో-ఆర్డినేటర్ గా సీనియర్ జర్నలిస్ట్ కే. రంగాచారీ వ్యవహరించారు. మొదటి రోజు తరగతులకు సుప్రసిద్ధ పాత్రికేయులు ఆర్.దిలీప్ రెడ్డి (సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్), ఆర్.వి.రామా రావు (విశాలాంధ్ర పత్రికా ఎడిటర్), మార్కండేయ (దిశ పత్రికా ఎడిటర్) లు మోడరేటర్స్‌గా హాజరయ్యారు. టీయూ డబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కే.రాజిరెడ్డి, సిద్దిపేట జిల్లా కార్యదర్శి అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య పరిరక్షణకు పెట్టుబడి పెడుతున్నామా !

మైదాన ఆటలు పిల్లలు, యువతకు మాత్రమే కాదని, పెద్దలు కూడా ఆడుతూ మన ఆరోగ్యాలను పరిరక్షించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. "ఆరోగ్యకర దేహంలో చురుకైన మెదడు (సౌండ్ మైండ్ ఇన్ సౌండ్ బాడీ)" ఉంటుందని మనం తెలుసుకోవాలి. ఏ పని సజావుగా, విజయవంతంగా పూర్తి చేయాలన్నా మనకు సంపూర్ణ ఆరోగ్యం ఉండాలి. ఆరోగ్య పరిరక్షణకు అనునిత్యం కొంత సమయం కేటాయించాలి, ఆరోగ్యంగా ఉన్నపుడుదాని విలువ తెలియదు. అనారోగ్యం చుట్టుముట్టినపుడు ఆరోగ్యం విలువ అవగతం అవుతుంది. ఆరోగ్యానికి తప్పనిసరిగా అరగంట నుండి గంట సమయం కేటాయిస్తే ఆరోగ్య దేవత మన శరీరంలో కొలువు ఉంటుంది. ఆటలు ఆడడం వల్ల శారీరక దృఢత్వం పెరిగి మానసిక చురుకుదనం కలుగుతుంది.

ఆటలతో బహుళ ప్రయోజనాలు:

ఆటలతో ఆనందం కలగడమే కాకుండా శారీరక, మానసిక వికాసం కలిగి శ్రేయస్సుకు దోహదపడుతుంది. నిత్య జీవితంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించాలన్నా, సమస్యలకు పరిష్కార నిర్ణయాలు తీసుకోవాలన్నా, జట్టు స్ఫూర్తి అనుభవంలోకి రావాలన్నా, సృజనాత్మక ఆలోచనలు అంకురించాలన్నా, జీవితం ఆనందమయం కావాలన్నా మైదాన ఆటలను ఆశ్రయించాలని నిపుణులు పేర్కొంటున్నారు. మన శరీరంలో ఆటలకు సంబంధించిన జన్యువులా ఉంటాయని, ఆటలు ఆడినవారిలో ఇవి చురుకుగా ఉంటూ మెదడు చురుదనాన్ని పెంచుతాయని శాస్త్ర పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. నిత్యం ఆటలు ఆడే వ్యక్తులు స్మార్ట్‌గా, స్ట్రాంగ్‌గా, హాపీగా ఉంటారని వెల్లడైంది. ఆటలు ఆడే పిల్లలు, యువత, పెద్దల్లో సహితం చురుకైన మెదడు, ఆలోచనా శక్తి పెరగడం, మానసిక శారీరక ఒత్తిడి తగ్గడం, జట్టుగా సమన్వయంతో పని చేసే అలవాటు కావడం, ఆత్మ విశ్వాసం పెరగడం, ప్రాబ్లమ్-సాల్వింగ్ స్కిల్స్ పెరగడం, విలక్షణ ఆలోచనలకు బీజాలు పడడం, ఓపిక పెరగడం, అనుకోని మార్పులను ఆకళింపు చేసుకొని ముందుకు సాగడం, శారీరక దృఢత్వం పెరిగి అన్ని ప్రతికూల వాతావరణాలను తట్టుకునే శక్తి పెరగడం, సామాజిక మానవీయ సంబంధాలు పెరగడం, నూతన మిత్రులు పెరగడం, ఉపశమనం కలగడం, విశ్రాంతి కలగడం, రీచార్జ్ కావడం లాంటి అనేక ప్రయోజనాలు కలుగుతాయని తెలుసుకోవాలి.

పెద్దలు ఆటల్లో పాల్గొనడం వల్ల తమలోని బాల్యం నిద్ర లేస్తుంది, అమితానందాన్ని బహుకరిస్తుంది. సంతోషాల మూటలను బహుకరిస్తుంది క్రీడా మైదానం. వయస్సును మరిచి మనందరం ఆటలను మనం అలవాటు చేసుకోవాలి. మన ఆరోగ్య పరిరక్షణకు మనమే ఆటపాటల్లో పాల్గొనాలి. మైదాన ఆటలు, సైక్లింగ్, వ్యాయామాలు, యోగా లాంటి అంశాలకు తగిన సమయాన్ని కేటాయిస్తూ, రేపటి మన ఆరోగ్యానికి నేడు పెట్టుబడి పెడదాం, ఆయురారోగ్యాలు, ఆనందమయ క్షణాలను ఆస్వాదిద్దాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# సామాజిక భద్రతా కవరేజీని విస్తరించడానికి ఎస్‌పీఆర్‌ఈఈ 2025 ప్రారంభించిన ఈఎస్ఐసీ

న్యూఢిల్లీ, జులై 18:ఈఎస్ఐ కార్పొరేషన్ 196వ సమావేశంలో ఎస్‌పీఆర్‌ఈఈ 2025 (ఉద్యోగులు, యాజమాన్యాల నమోదును ప్రోత్సహించే పథకం)ను కార్మిక రాజ్య బీమా సంస్థ (ఈఎస్ఐసీ) ఆమోదించింది.

ఈఎస్ఐ చట్టం ప్రకారం సామాజిక భద్రతా కవరేజీని విస్తరించడమే ఈఎస్ఐసీ ఆమోదించిన స్కీమ్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎంప్లాయర్స్ అండ్ ఎంప్లాయిస్ (ఎస్‌పీఆర్‌ఈఈ) 2025 లక్ష్యం. ఈ పథకం 2025 జులై 1 నుంచి డిసెంబర్ 31 వరకు అమలులో ఉంటుంది. ఇప్పటి వరకు నమోదు చేసుకోని యాజమాన్యాలు, ఒప్పంద, తాత్కాలికంగా పనిచేస్తున్న వారితో సహా ఉద్యోగులందరూ ఎలాంటి తనిఖీలు లేదా పాత బకాయిలతో సంబంధం లేకుండా రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశాన్ని ఈ పథకం కల్పిస్తుంది.

జరిమానాల భయాన్ని తొలగించి, రిజిస్ట్రేషన్ల ప్రక్రియను సులభతరం చేయడం ద్వారా స్వచ్ఛందంగా నమోదు చేసుకొనేలా ఈ పథకం ప్రోత్సహిస్తుంది. ఎస్‌పీఆర్‌ఈఈ పథకం ప్రారంభించడానికి ముందు నిర్దిష్ట కాలవ్యవధిలో నమోదు చేసుకోకపోతే.. చట్ట పరమైన చర్యలు ఎదుర్కోవాల్సి వచ్చేది. లేదా పాత బకాయిలు చెల్లించాల్సి వచ్చేది. ఈ అడ్డంకులను తొలగించి... నమోదు కాని ఇతర సంస్థలు, కార్మికులను సైతం ఈఎస్ఐ పరిధిలోకి తీసుకువచ్చి, సమగ్ర సామాజిక భద్రతను అందించడమే ఎస్‌పీఆర్‌ఈఈ 2025 లక్ష్యం.

ఎస్‌పీఆర్‌ఈఈ 2025 ప్రారంభంతో సమ్మిళితమైన, సామాజిక భద్రతను అందించే పురోగమన సమాజం దిశగా కార్మిక రాజ్య బీమా సంస్థ ముందడుగు వేసింది. రిజిస్ట్రేషన్ ప్రక్రియను సరళతరం చేసి పాత బకాయిల నుంచి మినహాయింపు ఇవ్వడం ద్వారా తమ శ్రామిక శక్తిని క్రమబద్ధీకరించుకొనేలా యాజమాన్యాలను ప్రోత్సహిస్తుంది. అలాగే మరింత మంది కార్మికులను ముఖ్యంగా కాంట్రాక్టు రంగాల్లో పని చేసేవారు ఈఎస్ఐ చట్టం ద్వారా అవసరమైన ఆరోగ్య, సామాజిక ప్రయోజనాలను పొందేలా చేస్తుంది. భారత్‌లో సంక్షేమ కేంద్రక కార్మిక వ్యవస్థ దార్శనికతకు అనుగుణంగా దాని పరిధిని బలోపేతం చేసుకోవడానికి, సార్వత్రిక సామాజిక భద్రత అనే లక్ష్యాన్ని నెరవేర్చడానికి ఈఎస్ఐసీ కట్టుబడి ఉంది.

# భారత్ నేతృత్వంలో ఏఐ-ఆధారిత ఆవిష్కరణలతో గ్లోబల్ క్రియేటివ్ ఎకానమీ : సమాచార-ప్రసార శాఖ కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు

న్యూఢిల్లీ, జులై 18:దేశవ్యాప్తంగా ప్రతి భాషలో ప్రతి ఒక్కరికీ సమగ్ర సమాచారాన్నిఅందించడానికి భాషాపరమైన అంతరాలను తగ్గించే ఏఐ-ఆధారిత పరిష్కారాలను అమలు చేసే దిశగా సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ చర్యలు తీసుకుంటోంది. దేశవ్యాప్తంగా ఏఐ/ఎమ్ఎల్-ఆధారిత సాంకేతిక పరిష్కారాల కోసం కృషిచేస్తున్న ఇంక్యుబేటర్లు, అంకుర సంస్థలతో సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు ఈరోజు హైదరాబాద్‌లోని టి-హబ్ లో ఒక సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో టి-హబ్ సీఈఓతో పాటు, టి-హబ్‌లో వివిధ కార్యకలాపాల్లో నిమగ్నమై ఉన్న అంకుర సంస్థలు, ఐఐటీ హైదరాబాద్, ఎన్ఐటీల ఎక్సలెన్స్ సెంటర్ల ప్రతినిధులు, ఇంజినీరింగ్ విద్యాసంస్థలలో క్రియాశీల ఆవిష్కరణ విభాగాల ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శ్రీ జాజు మాట్లాడుతూ.. దేశంలోని క్రియేటివ్ ఎకానమీని ప్రోత్సహించాలనే గౌరవ ప్రధానమంత్రి దార్శనికతకు అనుగుణంగా సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ వేవెక్స్ స్టార్టప్




యాక్సిలరేటర్ వేదికను ఏర్పాటు చేసిందన్నారు. భవిష్యత్తుకు సన్నద్ధంగా ఉండే అత్యాధునిక డిజిటల్ వ్యవస్థ నిర్మాణంలో కీలకమైన 'కళా సేతు', 'భాషా సేతు' పోటీలను ఈ వేదిక ద్వారా ప్రారంభించామని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొని.. దేశంలోని భాషాపరమైన, సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రతిబింబించే పరిష్కారాలను దేశీయంగాను, పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగాను అభివృద్ధి చేయాలని ప్రముఖ ఏఐ అంకుర సంస్థలను శ్రీ జాజు ఆహ్వానించారు.

https://wavex.wavesbazaar.com లోని వేవెక్స్ పోర్టల్ ద్వారా 'కళా సేతు', 'భాషా సేతు' పోటీల కోసం అంకురసంస్థలు నమోదు చేసుకుని, దరఖాస్తు చేసుకోవచ్చు. పోటీలకు సంబంధించిన సాంకేతిక, ఇతర వివరాలు వేవెక్స్ పోర్టల్‌లో అందుబాటులో ఉన్నాయి.. ఎంపికైన బృందాలు తమ పరిష్కారాలను న్యూఢిల్లీలో జాతీయ స్థాయి జ్యూరీ ఎదుట ప్రదర్శించాల్సి ఉంటుంది. పోటీల్లో విజేతగా నిలిచిన అంకుర సంస్థ తమ పరిష్కారాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడానికి అనువుగా ఎంఓయూ అందజేస్తారు. అలాగే .. ప్రయోగాత్మక దశలో ఏఐఆర్, డీడీ, పీఐబీల సహకారంతో పాటు వేవ్‌ఎక్స్ ఇన్నోవేషన్ ప్లాట్‌ఫామ్ కింద ఇంక్యుబేషన్ అవకాశాలు లభిస్తాయి.

వేవ్స్ కార్యక్రమంలో భాగంగా సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ వేవెక్స్ పేరుతో స్టార్టప్ యాక్సిలరేటర్ విభాగాన్ని ప్రారంభించింది. ఇది మీడియా, వినోదం, భాషా సాంకేతికత రంగాల్లో ఆవిష్కరణలను పెంపొందించే లక్ష్యంతో పనిచేస్తుంది. గత మే నెలలో ముంబయిలో నిర్వహించిన వేవ్స్ సదస్సులో భాగంగా.. ప్రభుత్వ సంస్థలు, పెట్టుబడిదారులు, పరిశ్రమ ప్రముఖులతో ప్రత్యక్షంగా సంభాషించేందుకు వీలు కల్పించడం ద్వారా 30కి పైగా సమర్థ అంకుర సంస్థలకు నిధులు పొందే అవకాశాలను వేవెక్స్ కల్పించింది. హ్యాకథాన్‌లు, ఇంక్యుబేషన్, మెంటార్‌షిప్, జాతీయ స్థాయి వేదికలతో కలిసిపనిచేయడం వంటి కార్యకలాపాల ద్వారా వేవెక్స్ విప్లవాత్మక ఆవిష్కరణలకు సహకారం అందిస్తోంది.

# కాళ్లు, చేతులు, కడుపుపై సూసైడ్ నోట్ రాసి..

# కట్నం వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య



న్యూఢిల్లీ, జులై 18:ఉత్తరప్రదేశ్‌లోని భాగ్‌పత్‌కు చెందిన 28 ఏళ్ల మహిళ వరకట్న వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నది. అయితే సూసైడ్ నోట్‌ను ఆమె తన శరీరంపై రాసుకున్నది. మనీషా అనే మహిళ పాయిజన్ తీసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. కాళ్లు, చేతులు, కడుపుపై పెన్‌తో ఆమె సూసైడ్ నోట్ రాసింది. భర్త కుందన్, అతని ఫ్యామిలీ పెట్టిన వేధింపులు తట్టుకోలేక తనవు చాలిస్తున్నట్లు ఆమె తన నోట్లో పేర్కొన్నది. హిందీ భాషలో ఆమె ఆ నోట్ రాసింది. భర్త కుందన్, ఫ్యామిలీ తన చావుకు కారణమని చెప్పింది.

తన వేదనకు చెందిన ఓ వీడియోను కూడా మనీషా రిలీజ్ చేసింది. పోలీసులు ఆ క్లిప్‌ను సీజ్ చేశారు. భర్త కుందన్, అతని తల్లి, సోదరుడు, తండ్రి వేధిస్తున్నట్లు దాంట్లో చెప్పిందామె. అదనపు కట్నం కింద కారు, డబ్బు కావాలని భర్త ఫ్యామిలీ అడుగుతున్నట్లు ఆమె పేర్కొన్నది. పెళ్లి కోసం 20 లక్షలు ఖర్చు చేశారని, బుల్లెట్ మోటర్‌సైకిల్‌ను కట్నం కింద ఇచ్చినట్లు ఆమె సూసైడ్ లేఖలో రాసింది. అప్పుడప్పుడు భర్త ఫ్యామిలీ కొట్టేవారని, అబార్షన్ చేసుకునేలా చేసినట్లు చెప్పిందామె. కట్నం ఇవ్వలేదని తనకు ఎలక్ట్రిక్ షాక్ ఇచ్చి చంపాలని చూసినట్లు పేర్కొన్నది.

2023లో మనీషా పెళ్లి చేసుకున్నది. నోయిడాకు చెందిన కుందన్‌ను ఆమె పెళ్లాడింది. అదనపు కట్నం కావాలని మరుదులు వేధించినట్లు ఆరోపించింది.

# బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నకిరేకల్‌లో రక్తదానం

నకిరేకల్, జూలై 18 : ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రదాత, మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు నోముల శంకర్‌యాదవ్ ఆధ్వర్యంలో నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని మెయిన్ సెంటర్‌లో శుక్రవారం పెద్దఎత్తున రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా యువకులు రక్తదానం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి జగదీశ్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు గాదె శివ, నోముల శంకర్ యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని పది సంవత్సరాలు వెలుగులతో నింపిన సూర్యుడు, ఉమ్మడి నల్లగొండ జిల్లాకు కాళేశ్వరం నీళ్లు తీసుకొచ్చిన భగీరథుడు జగదీశ్‌రెడ్డి అని కొనియాడారు.

# ప్రజల పక్షాన సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నిరంతర పోరాటం : ప్రదీప్ సింగ్ ఠాగూర్




ఖమ్మం, జులై 18: దేశంలో మతోన్మాద బీజేపీకి, రాష్ట్రంలో ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వానికి, భద్రాద్రి కొత్తగూడేనికి నీళ్లు రాకుండా చేసిన అధికార పార్టీ మంత్రులపై సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుందని ఆ పార్టీ కేంద్ర కార్యదర్శి ప్రదీప్‌సింగ్ ఠాగూర్, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య అన్నారు. శుక్రవారం ఇల్లెందు పట్టణం చంద్ర కృష్ణమూర్తి ట్రస్ట్ భవనంలో వారు మాట్లాడుతూ.. నేడు దేశంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ వైనార్టీలను శత్రువులుగా ఎంచుకుని వేటాడి చంపుతున్నట్లు తెలిపారు. పౌర, ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తూ, దాడులకు తెగపడుతూ, భారత రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్నారన్నారు. దేశంలో ఒక్క శాతం ఉన్న కార్పొరేట్ శక్తులకు దేశ సంపద, సహజ వనరులను తాకట్టు పెడుతూ ప్రశ్నించిన వారిని అర్బన్ నక్సలైట్లుగా ముద్ర వేసి జైల్లో కుక్కుతున్నారన్నారు.

మణిపూర్ మత అల్లర్లు, బస్తర్ చత్తీస్‌గఢ్ ఏరియాలో అమాయక ఆదివాసులను చంపుతూ రక్తపుటేరులు పారిస్తున్నారన్నారు. మధ్య భారతంలో భారత రాజ్యాంగం అమలు కావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, హామీలను గాలికి వదిలేసిందన్నారు. భద్రాద్రి నీళ్లను భద్రాద్రి జిల్లాకు ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ, రమక్క, కేజీ రామచందర్, చిన్న చంద్రన్న, చంద్రశేఖర్ జీవిత సహచరి విమల, కెచ్చల రంగారెడ్డి, ముద్ద భిక్షం, నాయిని రాజు, జగ్గన్న, అమర్లపూడి రాము, అజ్మీర బిచ్చు, కొత్తపల్లి రవి, జాటోత్ కృష్ణబుర్ర వెంకన్న, యాకూబ్ శావలి, రేస్ బోసు, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు కాంపాటి పృథ్వీ, పీవైఎల్ రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్ పాల్గొన్నారు.

# మహాలక్ష్మి అమ్మవారికి ఆషాడ బోనాలు.. భక్తులతో కిటకిటలాడిన మహాలక్ష్మి మందిరం




కరీంనగర్, జులై 18: మెట్‌పల్లి పట్టణంలో మహాలక్ష్మి అమ్మవారికి భక్తులు శుక్రవారం ఆషాఢ బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో నైవేద్యాన్ని వండి బోనం ఎత్తుకొని తప్పు చప్పులతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని తమ కుటుంబాన్ని చల్లగా చూడు తల్లి అంటూ బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

కాగా పలువురు ప్రజా ప్రతినిధులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. కాగా పలు సంఘాల సభ్యులు వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించారు.

శుక్రవారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున రావడంతో మహాలక్ష్మి అమ్మవారి దర్శనానికి గంటల తరబడి క్యూ లైన్లో వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ పై ఉచిత 5-రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను నిర్వహించనున్న సి-డాక్, హైదరాబాద్

న్యూఢిల్లీ, జులై 18:భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ ఉ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ మద్దతుతో హైదరాబాద్‌లోని సి-డాక్ సంస్థ ఆగస్టు 4 నుండి 8, 2025 వరకు "ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ఐడియా టు ప్రోటోటైప్ టు ప్రొడక్ట్" పై 5 రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ను నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం ఎంఎ, పాలిటెక్నిక్ కాలేజీల అధ్యాపకులు మరియు ూఇఓ సబ్జెక్టులను బోధించే పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ల కోసం ప్రత్యేకంగా రూపొం దించబడింది. ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ లో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ఆర్కిటెక్చర్, ఎనీ కేస్ స్టడీస్, ఎనీ ఎకోసిస్టమ్, ప్రోటో కాల్స్ , ఎనీ కమ్యూనికేషన్ టెక్నాలజీలు, ఎనీ నెట్‌వర్కింగ్, అప్లికేషన్ లేయర్ ప్రోటోకాల్‌లు, క్లౌడ్ కంప్యూటింగ్ ప్లాట్‌ఫారమ్‌లు, ఐడియా నుండి ప్రోటోటైప్ నుండి ప్రోడక్ట్ వరకు , మరియు ఎనీ సెక్యూరిటీ మొదలైన కీలక సాంకేతిక అంశాలపై 40 గంటల నిపుణుల సెషన్‌లు ఉంటాయి.

పరిమిత సీట్లు అందుబాటులో ఉన్నందున, మొదట వచ్చిన వారికి ప్రాధాన్యత ఆధారంగా సీట్లు కేటాయించబడతాయి. శిక్షణ పూర్తి చేసి ముగింపు పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు ప్రదానం చేయబడతాయి. అర్హత గల అధ్యాపకులు జూలై 31, 2025 లోపు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోగలరు.

ఆహ్వానము

తుమ్మోజు రామలక్ష్మణాచార్యులు రచన

సృష్టికర్త శతకము




ఆవిష్కరణ మహోత్సవము

తేది: 27 జూలై 2025 ఆదివారం సాయంత్రం గం.6లకు

వేదిక: రామ్మోహన్ గ్రంథాలయం, బందర్ రోడ్, బందరు లాకులు దగ్గర, విజయవాడ

సభాధ్యక్షులు: డా॥ జి.వి.పూర్ణచంద్ శతాధిక గ్రంథకర్త

పుస్తక ఆవిష్కర్త: శ్రీ గబ్బిట దుర్గాప్రసాద్ అధ్యక్షులు, సరసభారతి

గ్రంథసమీక్ష: డా॥ గుమ్మా సాంబశివరావు ప్రముఖ రచయిత, సాహితీవిమర్శకులు

ఈ సభకు మిమ్మల్ని హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాము.

- చలపాక ప్రకాష్ వ్యవస్థాపక కార్యదర్శి

రమ్యభారతి సాహిత్య వేదిక

# నల్లగొండలో ఘనంగా మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నల్లగొండ, జూలై 18 : మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలు నల్లగొండ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. కార్యకర్తలు, అభిమానులు భారీ కేక్ ఏర్పాటు చేయగా పార్టీ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి కట్ చేశారు. ఈ సందర్భంగా రమావత్ రవీంద్రకుమార్ మాట్లా డుతూ.. నల్లగొండ జిల్లా ప్రజల పక్షాన జగదీశ్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జగదీశ్‌రెడ్డి ఉద్యమకాలం నుండి కేసీఆర్ వెన్నంటి ఉంటూ ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని, ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఎవరిన్ని కుట్రలు పన్నినా ఆయన నాయకత్వంలో ఉమ్మడి జిల్లాలో తిరిగి బీఆర్ఎస్ పార్టీ పూర్వ వైభవం సంతరించుకుంటుందన్నారు. వచ్చే ఎన్నికల్లో అన్ని స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏమాత్రం అభివృద్ధికి నోచుకోని ఉమ్మడి నల్లగొండ జిల్లాను సమర్థవంతమైన తన నాయకత్వంలో జగదీశ్‌రెడ్డి ఎంతో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఆయనకు భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు ప్రసాదించి మరింతగా ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధికి పాటుపడే విధంగా భగవంతుడి ఆశీర్వాదాలు ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, అభిమన్యు శ్రీనివాస్, పార్టీ పట్టణాధ్యక్షుడు బోనగిరి దేవేందర్, కనగల్, తిప్పర్తి, నల్లగొండ మండలాల అధ్యక్షులు అయితగోని యాదయ్య, పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, దేప వెంకట్‌రెడ్డి, ముఖ్య నాయకులు సింగం రామ్మోహన్, బక్క పిచ్చయ్య, కంచనపల్లి రవీందర్‌రావు, కొండూరు సత్యనారాయణ, రావుల శ్రీనివాస్‌రెడ్డి, మారగోని గణేశ్, జమాల్ ఖాద్రి, మెరుగు గోపి, అన్వర్ పాషా, గుండ్రెడ్డి యుగంధర్‌రెడ్డితో పాటు భారీ సంఖ్య లో అభిమానులు, పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్‌లో బల్దియాకు ఆరో ర్యాంకు



హైదరాబాద్, జులై 18: గ్రేటర్ హైదరాబాద్ మరో ప్రతిష్ఠాత్మకమైన అవార్డు అందుకుంది. గురువారం న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్వహించిన కార్యక్రమంలో కేంద్రమంత్రి మనోహర్‌లాల్ నుంచి స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డును పురపాలక పట్టణాభివృద్ధి కార్యదర్శి డాక్టర్ కె.ఇలంబర్తి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ స్వీకరించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ 2024 సర్వేలో 10 లక్షలు ఆపై జనాభా కలిగిన వ్యర్థాల రహిత నగరం కేటగిరీలో ఉత్తమ ప్రతిభ చూపిన గ్రేటర్ హైదరాబాద్ 6వ ర్యాంక్‌తో 7 స్టార్ రేటింగ్ పొందింది. ఓడీఎఫ్‌లో వాటర్ ప్లస్ సర్టిఫికెట్ కూడా జీహెచ్‌ఎంసీకి దక్కింది. గత సంవత్సరం గ్రేటర్ హైదరాబాద్ 9వ ర్యాంక్‌తో 5 స్టార్ హోదా పొందింది. అవార్డుల స్వీకరణ కార్యక్రమంలో శానిటేషన్ అదనపు కమిషనర్ రఘు ప్రసాద్, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ఎస్‌ఈ కోటేశ్వర రావు, ఈఈ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డును సాధించిన సందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతాశోభన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అవార్డు రావడంలో కీలక పాత్ర పోషించిన జీహెచ్‌ఎంసీ కమిషనర్, సంబంధిత అధికారులు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులకు మేయర్ అభినందనలు తెలిపారు.

కంటోన్మెంట్ బోర్డుకు మొదటిస్థానం

క్లీనెస్ట్ కంటోన్మెంట్ బోర్డుల్లో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు తొలి స్థానాన్ని సంపాదించుకుంది. పరిశుభ్రత, పచ్చదనం, చెత్త సేకరణ, మరెన్నో పర్యావరణ సంబంధ విషయాల్లో కంటోన్మెంట్ బోర్డుకు మంచి గుర్తింపు ఉంది. తాజాగా జాతీయస్థాయిలో మినిస్టీరియల్ విభాగంలో స్వచ్ఛ సర్వేక్షణ్ 2024-25 అవార్డుకు ఎంపికైంది. ఈ క్రమంలో గురువారం ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డును కేంద్ర పట్టణ వ్యవహారాలు, గృహనిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ చేతుల మీదుగా కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్ నాయక్, జాయింట్ సీఈఓ పల్లవి, నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మదా మల్లికార్జున్, బోర్డు అధికారి దేవేందర్ అందుకున్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు ఎంపిక కావడానికి సేవాస్థాయి పురోగతి, నాణ్యమైన చెత్త సేకరణ, ప్రత్యేకంగా వాహనాల నిర్వహణ, పారిశుధ్య పనితీరు, సర్టిఫికేషన్ విధానంతో పాటు పలు అంశాల్లో తీసుకున్న నిర్ణయాల్లో ప్రజలు భాగస్వామ్యం కావడం, వారిని చైతన్యపరిచే కార్యక్రమాలు చేపట్టడం, స్వచ్ఛ యాప్ ఉపయోగించడం వంటి అంశాలు కంటోన్మెంట్ అవార్డుకు ఎంపిక కావడంలో ప్రధానంగా ఉన్నాయి. అవార్డు రావడంపై కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. ఇందులో బోర్డు ప్రజల ఐక్యత, వారి భాగస్వామ్యం ప్రధాన పాత్ర పోషించాయన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు దక్కడంపై బోర్డు ప్రజలకు అభినందనలు తెలిపారు.

## బనకచర్లపై సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టతనివ్వాలి - జాన్‌వెస్లీ

రామగిరి, జులై 18 : బనకచర్లపై కొన్ని నిర్ణయాలు జరిగాయని ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ మంత్రి రామానాయుడు ప్రకటన చేసిన నేపథ్యంలో స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత తెలంగాణ ముఖ్యమంత్రిపై ఉందని, ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే ప్రజలకు స్పష్టత ఇవ్వాలని సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. శుక్రవారం నల్లగొండ జిల్లా కేంద్రం లోని దొడ్డి కొమరయ్య భవన్‌లో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సమావేశానికి హాజరైన ఆయన ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బనకచర్లపై సమావేశం జరిగి ఉంటే ఆ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, రాష్ట్రానికి వరద, మిగులు జలాలపై స్పష్టమైన వాటాలను తేల్చాలన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ రాష్ట్రాల మధ్య వివాదాలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తుందని విమర్శించారు.

# నల్ల రిబ్బన్లు కండ్లకు కట్టుకొని నిరసన



మాదాపూర్, జూలై 18: పైసా పైసా కూడా బెట్టి కష్టార్జితంతో స్థలాన్ని కొనుగోలు చేశాం.. మేము కబ్జాదారులం కాదు.. ప్రభుత్వమే మమ్ములను కాపాడాలంటూ సున్నం చెరువు బాధితులు నల్ల రిబ్బన్లను కండ్లకు గంతలుగా కట్టుకొని నిరసన ప్రదర్శన చేశారు. మాదాపూర్ లోని సియేట్ మారుతి హిల్స్ సొసైటీ కాలనీ సభ్యులు సున్నం చెరువు వద్ద హైడ్రా తప్పుడు సర్వే చేసిందని గురువారం నిరసన ప్రదర్శన చేశారు. అన్ని రకాల అనుమతులతో ఇండ్లను నిర్మించుకున్నామని, పైసా పైసా కూడా బెట్టి కష్టపడి సంపాదించిన సొమ్ముతో ప్లాట్లను కొనుగోలు చేశామని బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు.

## అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద జింక కళేబరం లభ్యం.. భక్తులను అప్రమత్తం చేసిన టీటీడీ

తిరుపతి, జులై 18: కొంతకాలంగా తిరుమల శ్రీవారి భక్తులను చిరుత పులులు భయాందోళనలకు గురి చేస్తున్నాయి. భక్తుల నడకదారులకు దగ్గరలోనే కనిపించడంతో ఆందోళనకు గురవుతున్నారు. తాజాగా మరోసారి అలిపిరి జూ పార్క్‌కు సమీపంలోనే చిరుత సంచరించింది. గురువారం తెల్లవారు జామున 5.30 గంటల ప్రాంతంలో ఫారెస్ట్ విభాగం ఏర్పాటు చేసిన ఇనుపకంచెను దాటి జూపార్క్ రోడ్డుపైకి వచ్చింది. అక్కడి నుంచి ఓ ప్రైవేటు కంటి ఆసుపత్రి వరకు చేరుకుంది.

# అరటి పండ్లు మాత్రమే కాదు..అరటి కాడలు కూడా మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు



హైదరాబాద్ జూలై 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్ )అరటి పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. అరటి పండ్లను తినడం వల్ల మనకు అనేక లాభాలు కలుగుతాయి. అనారోగ్యం బారిన పడిన వారు శక్తి కోసం అరటి పండ్లను తింటుంటారు. అయితే కేవలం అరటి పండ్లు మాత్రమే కాదు, అరటి కాడలు కూడా మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. వీటిల్లో అనేక పోషకాలు ఉంటాయి. అరటి కాడలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. 100 గ్రాముల అరటి కాడలను తింటే సుమారుగా 16 క్యాలరీల మేర శక్తి లభిస్తుంది. కొవ్వులు, కొలెస్ట్రాల్, సోడియం అసలే ఉండవు. పిండి పదార్థాలు చాలా తక్కువగా కేవలం 2 గ్రాములు మాత్రమే ఉంటాయి. అరటి కాడల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. విటమిన్లు బి6, సి, బి3లతోపాటు పొటాషియం, క్యాల్షియం, ఐరన్, ఫాస్ఫరస్, మాంగనీస్ వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. అందువల్ల అరటి కాడలను కూడా రోజూ తినాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

అరటి కాడలను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మలం కదలికలను సులభతరం చేస్తుంది. దీంతో మలబద్ధకం తగ్గుతుంది. అరటి కాడలు ప్రీబయోటిక్ ఆహారంగా పనిచేస్తాయి. దీని వల్ల జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. పొట్టలో ఏర్పడిన అసౌకర్యం తగ్గుతుంది. అరటి కాడలను తింటే అజీర్తి, అసిడిటీ, గుండెల్లో మంట వంటి జీర్ణ సమస్యలు తగ్గుతాయి. పైల్స్ ఉన్నవారికి ఈ కాడలు ఎంతగానో మేలు చేస్తాయి. జీర్ణాశయంలో ఏర్పడే అల్సర్లను సైతం తగ్గిస్తాయి. అరటి కాడల్లో క్యాలరీలు చాలా స్వల్పంగా ఉంటాయి. కొవ్వు అసలే ఉండదు. పైగా ఫైబర్ అధికంగా ఉంటుంది. కనుక ఈ కాడలను తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది.

అరటి కాడ సహజసిద్ధమైన డై యురెటిక్‌గా పనిచేస్తుంది. ఇది మూత్రం ధారాళంగా వచ్చేలా చేస్తుంది. దీంతో మూత్రం ద్వారా వ్యర్థాలు, టాక్సిన్లు సులభంగా బయటకు పోతాయి. శరీరంలో అదనంగా ఉండే ద్రవాలు బయటకు విసర్జించబడతాయి. దీంతో కిడ్నీలపై పడే భారం తగ్గుతుంది. అరటి కాడల్లో అధికంగా ఉండే పొటాషియం కిడ్నీల్లో స్టోన్స్ ఏర్పడకుండా చూస్తుంది. కిడ్నీ స్టోన్లు లేదా మూత్రాశయ ఇన్ఫెక్షన్లు ఉన్నవారు, మూత్రంలో మంట వస్తున్నవారు అరటి కాడలను తింటుంటే చక్కని ఫలితం ఉంటుంది.

అరటి కాడల్లో అధికంగా ఉండే ఫైబర్ వల్ల ఆహారం నెమ్మదిగా జీర్ణం అవుతుంది. దీంతో రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. దీని వల్ల షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. డయాబెటిస్ ఉన్నవారికి అరటి కాడలు ఎంతగానో మేలు చేస్తాయి. వీటిని తింటే షుగర్‌ను నియంత్రణలో ఉంచుకోవచ్చు.

అరటి కాడల్లో అధికంగా ఉండే పొటాషియం శరీరంలో సోడియం స్థాయిలను మెరుగ్గా నిర్వహిస్తుంది. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారు అరటి కాడలను తింటుంటే ఎంతగానో మేలు జరుగుతుంది. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. మన శరీరంలో ఉన్న కొలెస్ట్రాల్ స్థాయిలను నిర్వహించేందుకు కూడా అరటి కాడలు పనిచేస్తాయి. వీటిని తింటుంటే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీని వల్ల హార్ట్ ఎటాక్ రాకుండా అడ్డుకోవచ్చు. ఇలా అరటి కాడలను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

## టీడీపీకి సీనియర్ నేత రాజీనామా.. భావోద్వేగానికి గురైన మాజీ మంత్రి

అమరావతి, జులై 18: గోవా గవర్నర్‌గా నియమితులైన టీడీపీ సీనియర్ నేత , కేంద్ర, రాష్ట్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు పార్టీకి రాజీనామా చేశారు. విజయనగరం జిల్లా సింహాచలం అప్పన్న స్వామిని దర్శించుకున్న అనంతరం రాజీనామా పత్రాలపై సంతకాలు చేశారు . ఈ సందర్భంగా ఆయన భావోద్వేగానికి లోనై కంటతడిపెట్టారు.

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరైన పూసపాటి అశోక్ గజపతిరాజు తన రాజీనామా లేఖను టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు పంపించారు. టీడీపీ పార్టీ పొలిట్ బ్యూరోకు కూడా రాజీనామా చేస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు. పార్టీతో పాటు ప్రజలు, దేశానికి సేవ చేసేందుకు అవకాశం కల్పించిన చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ లేఖ కాపీని మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయానికి పంపారు. తన రాజీనామాను ఆమోదించాలని లేఖల్లో అధిష్టానాన్ని కోరారు. ఇటీవల దేశంలో మూడు రాష్ట్రాలకు ముగ్గురు గవర్నర్ల నియామకంలో అశోక్ గజపతిరాజును గోవా గవర్నర్ గా కేంద్రం నియమించింది. ఆయన త్వరలో బాధ్యతలు చేపట్టబోతున్నారు. ఈ నేపథ్యంలో తాను ప్రాతినిధ్యం వహిస్తున్న రాజకీయ పార్టీకి తప్పనిసరిగా రాజీనామా చేయాల్సి ఉండడంతో శుక్రవారం తన రాజీనామాను అధికారికంగా సమర్పించారు. 43 ఏళ్ల పాటు టీడీపీలోనే కొనసాగిన ఆయన 2004లో మినహా వరుసగా విజయనగరం ఎమ్మెల్యే, ఎంపీగా గెలుస్తూ వచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో మంత్రిగా కొనసాగారు.

## ఉన్న స్వర్ణ దేవాలయాన్ని పేల్చివేస్తామంటూ బెదిరింపు కాల్ -ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ను అరెస్టు

అమృత్‌సర్ జూలై 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో ఉన్న స్వర్ణ దేవాలయాన్ని పేల్చివేస్తామంటూ వస్తున్న బెదిరింపులకు చెందిన కేసులో పోలీసులు ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ను అరెస్టు చేశారు. బెదిరింపు ఈమెయిల్స్ చేసిన అనుమానితుడిని శుభం దూబేగా గుర్తించారు. అతని స్వస్థలం ఫరిదాబాద్. పోలీసు కమిషనర్ గురుప్రీత్ సింగ్ బుల్లార్ దీనిపై ప్రకటన చేశారు. పాక్షికంగా సక్సెస్ సాధించినట్లు ఆయన చెప్పారు. ప్రశ్నించే నిమిత్తం అతన్ని కస్టడీలోకి తీసుకున్నట్లు కమిషన్ వెల్లడించారు. దూబేకు చెందిన ల్యాప్‌టాప్, మొబైల్ ఫోన్లను సీజ్ చేశారు. వాటిని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు. జూలై 14వ తేదీ నుంచి శిరోమని గురుద్వారా ప్రబందక్ కమిటీకి ఆరు సార్లు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. గోల్డెన్ టెంపుల్‌ను పేల్చివేస్తామని బెదిరించారు. ఈ నేపథ్యంలో పోలీసులు భద్రతను పెంచారు. ఈ కేసు విచారణ కేంద్ర దర్యాప్తు సంస్థలు కూడా భాగస్వామ్యమైనట్లు బుల్లార్ తెలిపారు. కొన్ని సాఫ్ట్‌వేర్ కంపెనీలతో అనుమానితుడికి లింకు ఉన్నట్లు తెలుస్తోంది.

# భారతదేశంలో ఇది మన తూర్పు రాష్ట్రాల యుగం: ప్రధాని

న్యూఢిల్లీ, జులై 18:బీహార్‌లోని మోతీహారిలో ఈరోజు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ రూ.7,000 కోట్లకు పైగా విలువైన దేశ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం మరియు అంకితం చేశారు. పవిత్ర సావన్ మాసం సందర్భంగా బాబా సోమేశ్వరనాథ్ పాదాల వద్ద ప్రధానమంత్రి నమస్కరిస్తూ, బీహార్ నివాసితులందరి జీవితాల్లో ఆనందం మరియు శ్రేయస్సు ఉండాలని కోరుకుంటున్నానని ఆశీస్సులు కోరారు. సభను ఉద్దేశించి శ్రీ మోదీ మాట్లాడుతూ, ఇది చంపారన్ భూమి అని, చరిత్రను రూపొందించిన భూమి అని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో, ఈ భూమి మహాత్మా గాంధీకి కొత్త దిశానిర్దేశం చేసింది. ఈ భూమి నుండి వచ్చిన ప్రేరణ ఇప్పుడు బీహార్ యొక్క కొత్త భవిష్యత్తును రూపొందిస్తుందని ఆయన నొక్కి చెప్పారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలకు బీహార్ ప్రజలకు మరియు ప్రస్తుత అందరికీ ఆయన అభినందనలు తెలిపారు.

21వ శతాబ్దం వేగవంతమైన ప్రపంచ పురోగతిని చూస్తోందని, ఒకప్పుడు పాశ్చాత్య దేశాల ఆధిపత్యాన్ని మాత్రమే కలిగి ఉన్న తూర్పు దేశాలు ఇప్పుడు ఎక్కువగా పంచుకుంటున్నాయని, వాటి భాగస్వామ్యం మరియు ప్రభావం పెరుగుతోందని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు. తూర్పు దేశాలు అభివృద్ధిలో ఇప్పుడు కొత్త ఊపును పొందుతున్నాయని ఆయన నొక్కి చెప్పారు. దీనికి సమాంతరంగా, తూర్పు దేశాలు ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్నట్లే, భారతదేశంలో కూడా ఇది తూర్పు రాష్ట్రాల యుగం అని ప్రధానమంత్రి పేర్కొన్నారు. రాబోయే కాలంలో, తూర్పులోని మోతీహారి పశ్చిమాన ముంబై వలె ప్రముఖంగా మారాలని ప్రభుత్వం సంకల్పించిందని ఆయన ధృవీకరించారు. గురుగ్రామ్‌లో వలె గయలో సమాన అవకాశాలు, పుణె మాదిరిగానే పాట్నాలో పారిశ్రామిక వృద్ధి, సూరత్‌తో పోల్చదగిన సంతల్ పరగణాలో అభివృద్ధిని శ్రీ మోదీ ఊహించారు. జల్పైగురి మరియు జాజ్‌పూర్‌లలో పర్యాటకం జైపూర్ లాగా కొత్త రికార్డులు సృష్టిస్తుందని, బీర్భూమ్ ప్రజలు బెంగళూరులో ఉన్నట్లుగా అభివృద్ధి చెందుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

"తూర్పు భారతదేశాన్ని ముందుకు తీసుకెళ్లాలంటే, బీహార్‌ను అభివృద్ధి చెందిన రాష్ట్రంగా మాంచాలి" అని శ్రీ మోదీ నొక్కిచెప్పారు, కేంద్రం మరియు రాష్ట్రం రెండూ బీహార్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నందున నేడు బీహార్‌లో వేగవంతమైన పురోగతి సాధ్యమని పేర్కొన్నారు. మద్దతులో ఉన్న వైరుధ్యాన్ని వివరించడానికి ఆయన డేటాను ఉదహరించారు: గత ప్రభుత్వాలు కేంద్రంలో అధికారంలో ఉన్న 10 సంవత్సరాల కాలంలో, బీహార్ కేవలం ?2 లక్షల కోట్లు మాత్రమే పొందింది, ఇది శ్రీ నితీష్ కుమార్ నేతృత్వంలోని ప్రభుత్వంపై రాజకీయ ప్రతీకారం తీర్చుకునే ఒక రూపం అని వ్యాఖ్యానించారు. 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత, తన ప్రభుత్వం బీహార్‌పై ప్రతీకార రాజకీయాలకు ముగింపు పలికిందని, గత 10 సంవత్సరాలలో తమ పాలనలో బీహార్ అభివృద్ధికి దాదాపు ?9 లక్షల కోట్లు కేటాయించామని ప్రధానమంత్రి నొక్కి చెప్పారు. ఇది గత ప్రభుత్వం ఇచ్చిన దానికంటే నాలుగు రెట్లు ఎక్కువ అని, ఈ నిధులను బీహార్ అంతటా ప్రజా సంక్షేమం మరియు అభివృద్ధి ప్రాజెక్టులకు వినియోగిస్తున్నారని ఆయన ఎత్తి చూపారు.

రెండు దశాబ్దాల క్రితం బీహార్ ఎదుర్కొన్న నిరాశను అర్థం చేసుకోవడంలో నేటి తరం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, గత ప్రభుత్వాల పాలనలో అభివృద్ధి నిలిచిపోయిందని మరియు పేదల కోసం ఉద్దేశించిన నిధులు వారిని చేరుకోవడం దాదాపు అసాధ్యం అని శ్రీ మోదీ పేర్కొన్నారు. అప్పటి నాయకత్వం పేదల కోసం ఉద్దేశించిన డబ్బును దోచుకోవడంపైనే దృష్టి సారించిందని ఆయన విమర్శించారు. బీహార్ ప్రజల స్థితిస్థాపకతను ప్రధానమంత్రి ప్రశంసించారు, దీనిని అసాధ్యమైనది సాధ్యమయ్యే భూమి అని పిలిచారు. గత ప్రభుత్వాల సంకెళ్ల నుండి బీహార్‌ను విముక్తి చేసినందుకు, సంక్షేమ పథకాలను పేదలకు నేరుగా అందించడానికి వీలు కల్పించినందుకు ప్రజలను ఆయన ప్రశంసించారు. గత 11 సంవత్సరాలలో దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 4 కోట్లకు పైగా ఇళ్లు నిర్మించబడ్డాయని, బీహార్‌లోనే దాదాపు 60 లక్షలు నిర్మించబడ్డాయని శ్రీ మోదీ నొక్కిచెప్పారు. ఈ సంఖ్య నార్వే, న్యూజిలాండ్ మరియు సింగపూర్ వంటి దేశాల మొత్తం జనాభాను మించిపోయిందని ఆయన పేర్కొన్నారు.

"మోతీహారి జిల్లాలోనే దాదాపు 3 లక్షల కుటుంబాలకు పక్కా ఇళ్ళు లభించాయి, మరియు ఈ సంఖ్య వేగంగా పెరుగుతూనే ఉంది. ఈ ప్రాంతంలో 12,000 కు పైగా కుటుంబాలు నేడు తమ కొత్త ఇళ్ల తాళాలను అందుకున్నాయి" అని శ్రీ మోదీ అన్నారు. అదనంగా, 40,000 కు పైగా పేద కుటుంబాలు పక్కా ఇళ్ళు నిర్మించడానికి వారి బ్యాంకు ఖాతాలలో నిధులు అందుకున్నాయి, వీరిలో ఎక్కువ మంది దళిత, మహాదళిత మరియు వెనుకబడిన వర్గాలకు చెందినవారు. గత ప్రభుత్వ పాలనలో, పేదలు అలాంటి గృహాలను పొందడం ఊహించలేనిదని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. వారి పదవీకాలంలో, ప్రజలు తమ ఇళ్లకు రంగులు వేయడానికి కూడా భయపడ్డారని, భూస్వాములు లక్ష్యంగా చేసుకుంటారని ఆందోళన చెందారని ఆయన గుర్తు చేసుకున్నారు. గత పాలక పార్టీకి చెందిన నాయకులు ప్రజలకు పక్కా ఇళ్ళు అందించలేకపోయారని ఆయన నొక్కి చెప్పారు.

బీహార్ పురోగతికి ఆ రాష్ట్ర తల్లులు మరియు సోదరీమణుల బలం మరియు దృఢ సంకల్పమే కారణమని శ్రీ మోదీ పేర్కొంటూ, బీహార్‌లోని మహిళలు తమ ప్రభుత్వం తీసుకునే ప్రతి అడుగు యొక్క ప్రాముఖ్యతను స్పష్టంగా అర్థం చేసుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో ఉన్నారని ఆయన గుర్తించారు మరియు బ్యాంకు ఖాతాలు అందుబాటులో లేకపోవడంతో వారు ?10 కూడా దాచుకోవాల్సిన రోజులను, బ్యాంకుల్లోకి ప్రవేశం నిరాకరించబడిన రోజులను గుర్తు చేసుకున్నారు. పేదల గౌరవాన్ని తాను అర్థం చేసుకున్నానని ప్రధానమంత్రి ధృవీకరించారు మరియు వెనుకబడిన వారికి బ్యాంకుల తలుపులు ఎందుకు మూసివేయబడ్డాయని తాను ఎలా ప్రశ్నించాడో గుర్తు చేసుకున్నారు. జన్ ధన్ ఖాతాలను తెరవడానికి ప్రారంభించిన భారీ ప్రచారాన్ని ఆయన హైలైట్ చేశారు, ఇది మహిళలకు ఎంతో ప్రయోజనం చేకూర్చింది, బీహార్‌లో దాదాపు 3.5 కోట్ల మంది మహిళలు ఇప్పుడు జన్ ధన్ ఖాతాలను కలిగి ఉన్నారు. ప్రభుత్వ పథకాల నిధులను ఇప్పుడు ఈ ఖాతాల్లోకి నేరుగా బదిలీ చేస్తున్నారని శ్రీ మోదీ నొక్కి చెప్పారు. శ్రీ నితీష్ కుమార్ నేతృత్వంలోని బీహార్ ప్రభుత్వం ఇటీవల వృద్ధులు, వికలాంగులు మరియు వితంతువు తల్లులకు నెలవారీ పెన్షన్‌ను ?400 నుండి ?1,100 కు పెంచిందని ఆయన ప్రస్తావించారు. ఈ డబ్బును నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నట్లు ప్రధానమంత్రి ఎత్తి చూపారు. గత ఒకటిన్నర నెలల్లోనే, బీహార్‌లోని 24,000 స్వయం సహాయక బృందాలు ?1,000 కోట్లకు పైగా సహాయం పొందాయని, తల్లులు మరియు సోదరీమణులు కలిగి ఉన్న జన్ ధన్ ఖాతాల ద్వారా అందించబడిన ఆర్థిక సాధికారత ఈ విజయానికి కారణమని ఆయన అన్నారు.


భాషా సాంస్కృతికశాఖ, తెలంగాణ ప్రభుత్వం
సౌజన్యంతో
అమరవాది ఫౌండేషన్
సాహిత్య, సాంస్కృతిక, బాల వికాస సంస్థ, హైదరాబాద్
శ్రీమతి అమరవాది హైమవతీ-డా. ఎ.సి.ఎం.ఎల్. ప్రసాద్ సాహిత్య పురస్కారం
పురస్కార గ్రహీత : శ్రీమతి శీలా సుభద్రాదేవి
డా. ఎ.సి.ఎం.ఎల్. ప్రసాద్-శ్రీమతి హైమవతి బాల సాహిత్య పురస్కారం
పురస్కార గ్రహీత : డా. అమ్మిన శ్రీనివాస రాజు
డా. అమరవాది నీరజ అంజు బాలల బొమ్మల కథా పుస్తకం | డా. పత్తిపాక మోహన్ తెలుగు బాల గీతాల హిందీ అనువాదం హరే భరే గీత్ అను: డా. షేక్ అబ్దుల్ ఘనీ | శ్రీ గరిపెల్లి అశోక్ గోటీలాట బాలల కథా సంపుటి
పుస్తకాల ఆవిష్కరణ – బాలల కథల పోటీ విజేతలకు బహుమతి ప్రదానం
27 జూన్, 2025 ఆదివారం, మధ్యాహ్నం గం. 2.30 నుండి 4.30 వరకు
సమావేశ మందిరం, మొదటి అంతస్తు, రవీంద్ర భారతి, హైదరాబాద్
సభాధ్యక్షులు
డా. పత్తిపాక మోహన్
దక్షిణ ప్రాంత అధికారి, నేషనల్ బుక్ ట్రస్ట్, విద్యా మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం
ముఖ్య అతిథి
ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి
పూర్వాధ్యక్షులు, తెలుగుశాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం & అఖిల భారత, జా.సా.ప.
జ్యోతి ప్రకాశనం
శ్రీమతి మాడభూషి లలితా దేవి
అధ్యక్షులు, డా. మాడభూషి రంగాచార్య స్మారక సమితి
అమరవాది ఫౌండేషన్ పక్షాన
డా. అమరవాది నీరజ అధ్యక్షులు | ఎ. సీతారాం ఉపాధ్యక్షులు | చింతకింది మాల్య ప్రధాన కార్యదర్శి | డా. హారిక చెరుకుపల్లి నిర్వాహక కార్యదర్శి


## శాకాంబరి అలంకరణలో జోగులాంబ దేవీ.. దర్శించుకున్న ఎమ్మెల్యే విజయుడు



అలంపూర్, జులై 18:: జోగుళాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు దర్శించుకున్నారు. ఆషాడ మాసం చివరి శుక్రవారం సందర్భంగా శాకాంబరి దేవి అలంకారంలో భక్తులకు దర్శన మించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జోగులాంబ దేవి అమ్మవారు ,శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి దర్శించు కుని పూజలు చేశారు. అధికారులు, అర్చకులు, ఆలయ ఈవో పురేందర్ కుమార్ ఆలయ మర్యాదలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేను శేష వస్త్రాలతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. అనంతరం ఎమ్మెల్యే భక్తులకు స్వామి, అమ్మవార్ల ప్రసాదాన్ని అందజేశారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# పహల్గాంలో పర్యాటకులను ఊచకోత కోసిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్‌ను ఉగ్ర సంస్థగా ప్రకటించిన అమెరిక

వాషింగ్టన్ జూలై 18 (ఎక్స్ ప్రెస్ న్యూస్ )(;: జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులను ఊచకోత కోసిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ )ను అగ్రరాజ్యం అమెరికా ఉగ్ర సంస్థగా ప్రకటించింది. పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న లష్కరే తోయిబాకు అది ముసుగు సంస్థ అని పేర్కొన్నది. ఈ మేరకు అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియో వెల్లడించారు. ఏప్రిల్ 22న పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులకు తెగబడిన విషయం తెలిసిందే. హిందువులను లక్ష్యంగా చేసుకుని చేసిన ఈ దాడిలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. దాడికి పాల్పడింది తామేనంటూ టీఆర్‌ఎఫ్ ప్రకటించుకున్నది. ఈ నేపథ్యంలో టీఆర్‌ఎఫ్‌ను అమెరికా విదేశీ ఉగ్రవాద సంస్థగా ప్రకటించింది. ది రెసిస్టెంట్ ఫ్రంట్‌ను విదేశీ ఉగ్రవాద సంస్థ గా, ప్రత్యేకంగా నియమితమైన గ్లోబల్ టెర్రరిస్ట్ ఆర్గనైజేషన్‌గా అమెరికా గుర్తిస్తున్నట్లు మార్కో రూబియో ప్రకటించారు. 2008 ముంబై ఉగ్రదాడి తర్వాత భారత్‌లో చోటుచేసుకున్న దాడుల్లో పహల్గాం ఘటనే అతిపెద్దదని చెప్పారు. భారత భద్రత దళాలపై గతంలో జరిగిన పలు దాడులకు టీఆర్‌ఎఫ్ బాధ్యత వహించిందన్నారు. కాగా, పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్ 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాక్‌పై దాడులు చేపట్టి ఉగ్రమూకల క్యాంపులను ధ్వంసం చేసిన విషయం తెలిసిందే.

### పేరుకే టీఆర్‌ఎఫ్..

టీఆర్‌ఎఫ్ 2019లో లష్కరే తోయిబాకు అనుబంధ సంస్థగా ఏర్పడింది. ఇది లష్కరేకు ఉన్న మరో పేరుతప్ప మరేమీకాదు. . పుల్వామా దాడి, జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే 370 ఆర్టికల్ రద్దు తర్వాత ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్‌ఫోర్స్ పరిశీలన నుంచి తప్పించుకునేందుకు పాక్ ఆర్మీ, ఐఎస్ఐ వ్యూహకర్తలు టీఆర్‌ఎఫ్ అనే పేరుతో లష్కరే కోర్ గ్రూప్‌ను తెరపైకి తెచ్చారు.

గత మూడునాలుగేండ్లుగా జమ్ముకశ్మీర్‌లో వలస కార్మికులు, కశ్మీరీ పండిట్లతోపాటు సాధారణ పౌరులను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడుతున్నది. 2021 జూన్‌లో జమ్ములోని ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌పై డ్రోన్ దాడులు చేసింది.

ఈ నేపథ్యంలో చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కింద 2023 జనవరిలో టీఆర్‌ఎఫ్‌పై కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించింది. 2022లో దీని కమాండర్ సజ్జాద్ గుల్‌ను ఉగ్రవాదిగా ప్రకటించింది.

# "అంత్యోదయ" స్ఫూర్తి ఉమ్మడి బాధ్యత: లోక్ సభ స్పీకర్



2047 నాటికి విక్షిత్ భారత్ వైపు భారతీయ యువత ప్రయాణంలో వారికి సరైన మార్గదర్శకత్వం, సాంకేతిక మద్దతు మరియు విధాన రూపకల్పన అవసరమని లోక్‌సభ స్పీకర్ శ్రీ ఓం బిర్లా ఈరోజు నొక్కి చెప్పారు. ఈ విషయంలో, సమాజం మరియు దేశం యొక్క సమగ్ర అభివృద్ధిలో సామాజిక సంస్థల పాత్ర చాలా ముఖ్యమైనదని స్పీకర్ నొక్కి చెప్పారు.

"అంత్యోదయ" (చివరి వ్యక్తిని ఉద్ధరించడం) స్ఫూర్తిని కలిగి ఉండటం, సమాజంలోని ఏ సభ్యుడిని కూడా పురోగతి రేసులో వదిలివేయకుండా చూసుకోవడం ఉమ్మడి బాధ్యత అని శ్రీ బిర్లా గమనించారు. ఈ విషయంలో జైన సమాజం చేస్తున్న ప్రయత్నాలు స్ఫూర్తిదాయకం మరియు ఆదర్శప్రాయమైనవి అని ఆయన అన్నారు. భారతదేశ యువత సంఖ్యలోనే కాకుండా దృఢ సంకల్పంలో కూడా విస్తారంగా ఉన్నారని శ్రీ బిర్లా నొక్కి చెప్పారు. వారు మార్పు పట్ల మక్కువ, భవిష్యత్తును రూపొందించే సామర్థ్యం మరియు దేశ నిర్మాణం పట్ల ఉత్సాహాన్ని కలిగి ఉన్నారు. యువత ఉద్యోగార్థులు మాత్రమే కాదు, ఉద్యోగ సృష్టికర్తలుగా మారుతున్నారని ఆయన పేర్కొన్నారు. స్టార్ట్-అప్ ఇండియా, స్కిల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా మరియు గ్రీన్ ఎనర్జీ మిషన్ వంటి ప్రచారాలు వారి శక్తిని సానుకూలంగా నిర్దేశించాయని ఆయన అన్నారు.

జీతో కేవలం వాణిజ్యం మరియు వ్యాపారం కోసం ఒక కమ్యూనిటీ సంస్థ కాదని శ్రీ బిర్లా పేర్కొన్నారు; ఇది వాణిజ్యం, ఆవిష్కరణలు, జైన సూత్రాలు, జైన ఆలోచనలు, జైన సాధువుల బోధనలు మరియు భగవాన్ మహావీర్ తత్వాలు కలిసి వచ్చే సంస్థ అని శ్రీ బిర్లా అభిప్రాయపడ్డారు. ఏమీ అనేది కొత్త సాంకేతికత, ఆలోచనలు మరియు ఆవిష్కరణలను పంచుకునే వేదిక అని ఆయన అన్నారు. ఈ దిశలో ఏమీ ఒక ఉదాహరణగా నిలుస్తోందని ఆయన అన్నారు. ఆర్థిక, విద్యా మరియు సేవా ఆధారిత కార్యకలాపాల ద్వారా, ఈ సంస్థ జైన సమాజాన్ని శక్తివంతం చేయడమే కాకుండా భారతదేశ అభివృద్ధికి గణనీయమైన సహకారాన్ని అందిస్తోంది.

వాణిజ్యం, పరిశ్రమ, సామాజిక రంగాలు, పట్టణ రాజకీయాలు, సాంకేతికత మరియు విజ్ఞానం, సామాజిక సేవ లేదా ప్రభుత్వ సేవలో జైన సమాజం వారి నైతికత మరియు ఆధ్యాత్మిక విశ్వాసం కారణంగా దేశంలో ఒక ముఖ్యమైన స్థానాన్ని ఏర్పరచుకుందని శ్రీ బిర్లా పేర్కొన్నారు. భారతదేశంలోనే కాకుండా అనేక ఇతర దేశాలలో కూడా జైన సమాజం పురోగతి, శ్రేయస్సు మరియు ఆనందానికి దోహదపడిందని ఆయన అన్నారు. నైతిక ఆలోచనలు, సామాజిక సహకారం, అంకితభావం, సేవ, త్యాగం, ప్రపంచ శాంతి మరియు సద్భావన జైన సమాజం యొక్క ప్రధాన సూత్రాలని శ్రీ బిర్లా నొక్కిచెప్పారు.

భారత ప్రజాస్వామ్య బలం గురించి మాట్లాడుతూ, భారత ప్రజాస్వామ్యం కేవలం స్వాతంత్ర్యానంతర దృగ్విషయం కాదని, అది దేశం యొక్క పని తత్వాలు, సంస్కృతి, ప్రవర్తన, ఆధ్యాత్మిక విశ్వాసాలు మరియు సమాజం యొక్క సమిష్టి సంక్షేమంలో లోతుగా పొందుపరచబడిందని శ్రీ బిర్లా అన్నారు. స్వాతంత్ర్య సమయంలో, భారతదేశం వంటి పెద్ద మరియు వైవిధ్యభరితమైన దేశంలో ప్రజాస్వామ్యం విజయం సాధించదని చాలా దేశాలు నమ్మాయని, కానీ భారతదేశం వాటిని తప్పు అని నిరూపించిందని శ్రీ బిర్లా గుర్తు చేసుకున్నారు.

సంక్షోభాల సమయంలో దేశం ఎల్లప్పుడూ చర్చ, సామాజిక ప్రయత్నం మరియు సమిష్టి పరిష్కారం యొక్క సంస్కృతిని కలిగి ఉందని, ఇది దేశాన్ని కలిసి సవాళ్లను ఎదుర్కోగల సామర్థ్యాన్ని కలిగిస్తుందని ఆయన అన్నారు.

# వచ్చే నెల మూడో వారంలో ఓయూ 84వ స్నాతకోత్సవం

హైదరాబాద్, జులై 18:ఉస్మానియా యూనివర్సిటీ: ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీ 84వ స్నాతకోత్సవాన్ని వచ్చే నెల మూడో వారంలో నిర్వహించనున్నారు. పట్టాలు, పతకాలు స్వీకరించదలిచిన వారి నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఈ మేరకు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటన విడుదల చేశారు.

2022-23, 2023-24 విద్యాసంవత్సరాలలో అన్ని డిప్లొమా, యూజీ, పీజీ, ఎంఫిల్ తదితర కోర్సులు పూర్తి చేసి బంగారు పతకాలు పొందినవారు (దూరవిద్యా విధానం తో సహా) స్నాతకోత్సవంలో తమ పట్టాలు, పతకాలు తీసుకునేందుకు దరఖాస్తు చేసుకోవాలని శశికాంత్ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఏడాది ఆగస్టు 6వ తేదీ వరకు పీహెచ్‌డీ పట్టాలు పొందినవారు సైతం దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలోకి ప్రవేశించి సంబంధిత రుసుము చెల్లించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

అన్ని పీహెచ్‌డీ పట్టాలు, పీజీ, ఎంఫిల్, పీహెచ్డీ కోర్సులకు సంబంధించిన బంగారు పతకాలన్నింటినీ స్నాతకోత్సవంలో ప్రదానం చేయనున్నట్లు చెప్పారు. యూజీ బంగారు పతకాలను స్నాతకోత్సవం అనంతరం సంబంధిత కళాశాలల నుంచి పొందవచ్చన్నారు. శుక్రవారం నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు వీలు కల్పించినట్లు తెలిపారు. స్నాతకోత్సవంలో పట్టాలు స్వీకరించదలిచిన వారు వచ్చే నెల 7వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. రూ.500 అపరాధ రుసుముతో 12వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పంచ ప్రాణ్ - విక్షిత్ భారత్ కోసం మార్గదర్శక దృక్పథం: శ్రీ పియూష్ గోయల్

న్యూఢిల్లీ, జులై 18:కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రి శ్రీ పియూష్ గోయల్ ఈరోజు నోయిడాలో భారతదేశ అంతర్జాతీయ ఐక్యత ఉద్యమం (ఎఐఓజెఔ) సమావేశం 2025ను ప్రారంభించారు. విద్యార్థులు మరియు యువ నాయకుల ఉత్సాహభరితమైన సమావేశాన్ని ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ, అమృత్ కాల్ కోసం 'పంచ ప్రాణ్' (ఐదు ప్రతిజ్ఞలు) కింద ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ ఊహించిన విధంగా 2047 నాటికి విక్షిత్ భారత్‌ను నిర్మించడానికి యువత చురుకుగా సహకరించాలని కోరారు.

భారతదేశం ఒక పెద్ద పరివర్తన అంచున ఉందని శ్రీ గోయల్ హైలైట్ చేశారు. 2022 ఆగస్టు 15న ప్రధానమంత్రి ప్రసంగాన్ని గుర్తుచేసుకుంటూ, 2047లో భారతదేశ స్వాతంత్ర్యం యొక్క శతాబ్ది వరకు దారితీసే అమృత్ కాల్ యొక్క 25 సంవత్సరాల కాలం దేశానికి ఒక నిర్ణయాత్మక క్షణం అని ఆయన అన్నారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి యువత తమను తాము కట్టుబడి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

ఐదు ప్రతిజ్ఞలలో మొదటిది భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే సంకల్పం అని ఆయన వివరించారు. రాబోయే కొన్ని దశాబ్దాలలో యువత తమను తాము ఊహించుకోవాలని కోరుతూ, ఈ పరివర్తనకు వారే ప్రాథమిక చోదకులు అవుతారని ఆయన అన్నారు. "మిగిలిన నాలుగు ప్రతిజ్ఞలను కూడా సమాన గంభీరంగా స్వీకరించినట్లయితేనే ఈ నిబద్ధత నెరవేరుతుంది" అని ఆయన అన్నారు.

రెండవ ప్రతిజ్ఞ, వలసవాద మనస్తత్వాన్ని వదులుకోవడం అని శ్రీ గోయల్ పేర్కొన్నారు. ప్రపంచ ఆర్థిక శక్తి కేంద్రంగా భారతదేశం యొక్క గొప్ప చరిత్రను ప్రస్తావిస్తూ, శతాబ్దాల విదేశీ అణచివేత విశ్వాసాన్ని దెబ్బతీసి, పరిమితులను విధించిందని ఆయన అన్నారు. "మనం గత పరిమితులకు కట్టుబడి ఉండకూడదు, బదులుగా ప్రపంచ ప్రమాణాలను చేరుకోవాలని మరియు ప్రతిష్టాత్మక లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ఆకాంక్షించాలి" అని ఆయన అన్నారు.

మూడవ ప్రతిజ్ఞ భారతదేశ వారసత్వాన్ని గర్వించడం గురించి. అభివృద్ధి చెందిన దేశంగా మారే దిశగా మనం ముందుకు సాగుతున్నప్పుడు భారతదేశ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు మరియు విలువ వ్యవస్థలు లోతైన ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయని శ్రీ గోయల్ అన్నారు. "వికాస్ భీ, విరాసత్ భీ - మన వారసత్వాన్ని కాపాడుకుంటూ అభివృద్ధిని కొనసాగించాలి. మన వైవిధ్యమే మన బలం, మరియు మనం మన సంప్రదాయాలను పురోగతి వైపు సమిష్టి ప్రయాణంలో మిళితం చేయాలి" అని ఆయన అన్నారు.

నాల్గవ ప్రతిజ్ఞ గురించి మాట్లాడుతూ, దేశ ఐక్యత మరియు సమగ్రత అత్యంత ముఖ్యమైనవి అని మంత్రి అన్నారు. భారతదేశం మరియు విదేశాల నుండి యువతను నిమగ్నం చేయడానికి ఎఐఓజెఔ చేస్తున్న ప్రయత్నాలను ప్రశంసిస్తూ, ఈ ఐక్యత భారతదేశానికి గొప్ప బలం అని మరియు ప్రతి స్థాయిలో దీనిని పెంపొందించుకోవాలని శ్రీ గోయల్ వ్యాఖ్యానించారు. అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి దేశం యొక్క ప్రయాణానికి ఈ సమిష్టి స్ఫూర్తి ప్రాథమికమైనదని ఆయన నొక్కిచెప్పారు.

దేశ నిర్మాణానికి దోహదపడాలనే 1.4 బిలియన్ల భారతీయుల సమిష్టి సంకల్పం ఐదవ ప్రతిజ్ఞ అని ఆయన అన్నారు. అన్ని పౌరులు ఒక కుటుంబంలా కలిసి, భాగస్వామ్య బాధ్యత మరియు కరుణతో కలిసి పనిచేసినప్పుడే అభివృద్ధి చెందిన భారతదేశం ఆవిర్భవించగలదని శ్రీ గోయల్ నొక్కిచెప్పారు. "మనం అణగారిన వారి పట్ల శ్రద్ధ వహించాలి, వెనుకబడిన వారి పట్ల శ్రద్ధ వహించాలి మరియు మన పురోగతి సమ్మిళితంగా మరియు స్థిరంగా ఉండేలా చూసుకోవాలి" అని ఆయన అన్నారు.

దేశ నిర్మాణాన్ని ఒక విధిగా మరియు ప్రత్యేక హక్కుగా అంగీకరించాలని మరియు ప్రతి పనిని నిబద్ధత మరియు అంకితభావంతో నిర్వహించాలని మంత్రి యువతను ప్రోత్సహించారు. ఇతరుల పట్ల శ్రద్ధ మరియు శ్రద్ధను పెంపొందించుకోవాలని మరియు వారు చేపట్టే ఏ పనికైనా తమ వంతు కృషి చేయాలని ఆయన వారిని కోరారు.

ఉపాధ్యాయులు మరియు మార్గదర్శకుల పాత్రకు నివాళులు అర్పిస్తూ, పాఠశాల మరియు కళాశాల సంవత్సరాల్లో వారి సహకారాన్ని తరచుగా తేలికగా తీసుకుంటారని, కానీ వారు వ్యక్తులు మరియు దేశం యొక్క భవిష్యత్తును రూపొందించడంలో కీలక పాత్ర పోషిస్తారని శ్రీ గోయల్ అన్నారు. ఈ బంధాన్ని జీవితంలో అత్యంత విలువైన మరియు శాశ్వత సంబంధాలలో ఒకటిగా ఆయన అభివర్ణించారు.

# గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా విద్యార్థినికి సైకిల్ బహూకరణ



నల్గొండ, జులై 18:నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని రామాపురం గ్రామానికి చెందిన పిల్లలమర్రి కావేరికి గురువారం బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు రాపోలు నవీన్‌కుమార్ సైకిల్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అరిబండి సురేశ్‌బాబు రూ.5 వేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కావేరి తండ్రి, సోదరుడు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారని తెలిపారు

. నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నిత్యం నడుచుకుంటూ వెళ్తున్న విషయం తెలుసుకుని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుక సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా విద్యార్థిని నగదు, సైకిల్ బహుకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, బీఆర్ఎస్వీ నియోజక వర్గ అధ్యక్షుడు పల్లెపంగ నాగరాజు, మాజీ ఎంపీటీసీ ఎల్లబోయిన లింగయ్య, ముస్లిం మైనార్టీ పట్టణాధ్యక్షుడు ఎండీ హుస్సేన్, మహిళా నాయకురాలు ఖైరాబీ, పెద్దపంగ ఉపేందర్, సుదర్శన్, సతీశ్ పాల్గొన్నారు.

# విద్యార్థుల సమయానుకూలంగా బస్సులు నడపాలి : దేవరపల్లి ప్రవీణ్‌రెడ్డి



నల్గొండ, జులై 18: పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థుల సమయానుకూలంగా బస్సులు నడపాలని బీఆర్ఎస్వీ యాదాద్రి భువనగిరి జిల్లా కో ఆర్డినేటర్ దేవరపల్లి ప్రవీణ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆత్మకూర్(ఎం) మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బస్సుల సంఖ్య తగ్గించడంతో పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి భువనగిరి, మోత్కూర్, ఘట్‌కేసర్ ప్రాంతాలకు ప్రతిరోజు విద్యార్థులు వెళ్తుంటారని, సరైన సమయానికి బస్సులు రాకపోవడంతో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు.

సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బస్సుల సంఖ్యను పెంచడంతో పాటు, అన్ని గ్రామాల స్టేజీల వద్ద బస్సులు ఆపేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో యువజన విభాగం మండలాధ్యక్షుడు ప్రతికంఠం శంతన్‌రాజు, బీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు సుంచు నాగరాజు, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి గద్దం సతీశ్‌గౌడ్, ఆత్మకూరు(ఎం) పట్టణాధ్యక్షుడు ఎండి హైమద్, నర్సింహ్మ, రాజు పాల్గొన్నారు.






# పెండింగ్ డీఏలు, బిల్లులు వెంటనే చెల్లించాలి : కొణతం శ్రీనివాస్

నల్గొండ, జులై 18: ఉపాధ్యాయులందరికి డీఏలు, పెండింగ్ బిల్లులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని టీఎస్‌యూటీఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి కొణతం శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆత్మకూర్(ఎం) మండల కేంద్రంలో జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించి, పీఆర్సీని వెంటనే అమలు చేయాలని కోరారు. అదే విధంగా ప్రతి పాఠశాలలో మధ్యాహ్న భోజనం కోసం గ్యాస్ సిలిండర్లను అందివ్వాలన్నారు. గత సంవత్సరం విద్యార్థులకు అందజేసిన అల్పాహారం కోసం ఖర్చుచేసిన బిల్లులు విడుదల చేయాలన్నారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా నాయకులు కట్ట రమేశ్, మండల అధ్యక్ష, కార్యదర్శులు ఆరూర్ ఎల్లయ్య, దొడ్డి రవి, వెంకన్న, శ్రీను, సోమయ్య పాల్గొన్నారు.

# మెదక్ జిల్లాను వెనుకబాటుకు గురిచేసింది కాంగ్రెస్ పార్టీనే : హేమలతా శేఖర్ గౌడ్

మనోహరాబాద్, జూలై 18: గత ప్రభుత్వాల హయాంలో అణిచివేతకు గురైన మెదక్ జిల్లాను అనేక పథకాలతో అభివృద్ధి పరిచిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు ర్యాకల హేమలతా శేఖర్‌గౌడ్ అన్నారు. మనోహరాబాద్‌లో శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. దశాబ్దాలుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, ఇతర పార్టీలు మెదక్ జిల్లాను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన పదేండ్లలో మెదక్ జిల్లా దేశంలోనే ఆదర్శ జిల్లాగా నిలిచిందని తెలిపారు. గురువారం జిల్లా కేంద్రానికి వచ్చిన పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని దుయ్యబట్టారు.

మెదక్ జిల్లాను వెనుకబాటుకు గురిచేసిందే కాంగ్రెస్ పార్టీ అని హేమలత శేఖర్ గౌడ్ విమర్శించారు. కేవలం మెదక్ జిల్లానే కాకుండా రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అభివృద్ధి పర్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచి ఏడాదిన్నర అయినా ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుండానే రూ. 4 లక్షల కోట్ల అప్పు చేసిందని విమర్శించారు. ఆ అప్పు కూడా హెలికాప్టర్‌లో తిరగడానికి, ఢిల్లీకి మూటలు మోయడానికే తప్ప సంక్షేమ పథకాలకు ఉపయోగించలేదని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామీని నెరవేర్చకుండా కాలయాపన చేసి ప్రజల మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు.

# ఏనుగుల మంద ట్రాక్ దాటుతుండగా ఢీకొట్టిన రైలు.. మూడు ఏనుగులు మృతి..

న్యూఢిల్లీ, జులై 18: ఓ ఏనుగుల మంద రైల్వే ట్రాక్ దాటుతుండగా రైలు ఢీకొట్టడంతో మూడు ఏనుగులు మృతిచెందాయి. వాటిలో ఒక తల్లి ఏనుగు కాగా రెండు గున్న ఏనుగులు ఉన్నాయి. పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని బన్సోలా రైల్వేస్టేషన్ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది.

ఖరగ్‌పూర్-టాటానగర్ రైల్వే మార్గంలో ఏడు ఏనుగులతో కూడిన ఓ మంద ట్రాక్ దాటుతుండగా రైలు ఢీకొట్టింది. ఈ ఘటనలో తల్లి ఏనుగు సహా దాని రెండు పిల్లలు అక్కడికక్కడే మరణించాయి. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా ప్రాంతానికి చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించారు. ఏనుగుల కళేబరాలను క్రేన్ సాయంతో ట్రాక్‌పై నుంచి తొలగించి రైళ్ల రాకపోకలను పునరుద్ధరించారు. కాగా రైలు ప్రమాదాల్లో ఏనుగులు మరణించడం ఇదే తొలిసారి కాదని, దేశవ్యాప్తంగా పలు సందర్భాల్లో రైళ్లు ఢీకొట్టడంతో ఏనుగులు మృతిచెందాయని జంతు ప్రేమికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# కిట్టీ పార్టీలాగా వ్యవహరిస్తున్నారు

## -బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్ జులై 18 (ఎర్త్ ప్రెస్ న్యూస్ );రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి లాగా కాకుండా కిట్టీ పార్టీ ఆంటీ లాగా వ్యవహరిస్తున్నాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆధారాలు బయటపెట్టే దమ్ము లేక.. చీకట్లో చిట్‌చాట్‌ల పేరిట ఈ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఖమ్మం జిల్లాలో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. సోషల్ మీడియా రూమర్స్ అడిక్షన్స్ కూడా రేవంత్ రెడ్డికి పట్టుకున్నాయి. ఓ పిచ్చోడిలా మాట్లాడుతున్నాడు. జూబ్లీహిల్స్ ప్రాంతంలో డబ్బున్న మహిళలు మధ్యాహ్నం కిట్టి పార్టీలు చేసుకుంటుంటారు. రేవంత్ రెడ్డి కూడా కిట్టి పార్టీ ఆంటీలాగా వ్యవహరిస్తున్నాడు. ఎవడో ఎక్కడో చెప్పింది విని అదే నిజమనుకుని భ్రమించి, మళ్లీ ఓ పది మందిని పోగేసుకుని చిట్ చాట్‌ల పేరిట చిల్లర మాటలు మాట్లాడే నికృష్టుడు రేవంత్ రెడ్డి. దమ్ముంటే మగాడివి అయితే బయటకు వచ్చి ఆధారం బయటపెట్టు. నువ్వే సీఎం, నువ్వే హోం మంత్రి. ఒక దొంగలాగా చీకట్లో కూర్చొని పనికిమాలిన మాటలు మాట్లాడుతూ టైం పాస్ చేయకు అని కేటీఆర్ హెచ్చరించారు. శవాల మీద పేలాలు ఏరుకోవడం ఏందయ్యా..? నాకర్మం కాదు. ఎవడో దుబాయ్‌లో చనిపోతే దాన్ని నాకు అంటగట్టడం ఏంది నీ బొందా..? ఏమన్నా జ్ఞానం ఉందా నీకు అసలు..? రాష్ట్ర ముఖ్యమంత్రివా..? శవాల మీద పేలాలు ఏరుకునే దౌర్భాగ్యుడివా..? దమ్ముంటే ఆధారం బయటపెట్టు.. ఏ టెస్టు చేస్తావో చేయ్. లేదంటే ఈ కిట్టి పార్టీ ఆంటీ లాగా వాళ్ల చెవి కొరికి, వీళ్ల చెవి కొరికి హెడ్ లైన్ మేనేజ్‌మెంట్ చేసి, మీడియానే మేనేజ్ చేసి ఎక్కువ రోజులు బతకలేవు అని కేటీఆర్ సూచించారు. నా మీద ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే గతంలో నేను రేవంత్ రెడ్డి మీద కోర్టుకు పోయాను. కోర్టు ఏం చెప్పిందంటే చెత్త మాట్లాడితే చెప్పు తీసుకొని కొడుతాం అని చెప్పి ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చింది. దాన్ని పట్టుకుని రేవంత్ రెడ్డి స్టే అంటాడు. ఈ మూర్ఖుడికి ఇంజక్షన్ ఆర్డర్, స్టేకు తేడా తెలియదు. నువ్వు ముఖ్యమంత్రివి.. థర్డ్ రేట్ చిల్లరగాడిలా మాట్లాడకు అని రేవంత్ రెడ్డిని కేటీఆర్ హెచ్చరించారు.



# ప్రభుత్వ పాఠశాలలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది: హరీశ్‌రావు



మెదక్, జులై 18:కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పూర్తిగా తగ్గిపోయిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. విద్యాశాఖను తన దగ్గర పెట్టుకుని ఏనాడూ సమీక్ష నిర్వహించని గొప్ప ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని విమర్శించారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరులోని జిల్లా పరిషత్ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్‌తో కలిసి హరీశ్‌రావు ప్రారంభించారు. దాతల సహకారంతో విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం చిన్నకోడూరు పెద్దచెరువుపై నూతనంగా నిర్మించిన కట్ట మైసమ్మ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను పట్టించుకోకుండా పూర్తిగా నిర్వీర్యం చేసిందని విమర్శించారు. విద్యారంగానికి ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పాఠశాలలను బలోపేతం చేసినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులకు సన్నబియ్యంతో మధ్యాహ్న భోజన పథకం అందించినట్లు గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నాణ్యమైన భోజనం పెట్టకపోవడంతో విద్యార్థులు తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మా పిల్లలు బతికుంటే చాలని గురుకులాల నుంచి తమ పిల్లలను తల్లిదండ్రులు తీసుకెళ్లే పరిస్థితి దాపురించిందని అన్నారు. పదో తరగతి పరీక్షా ఫలితాల్లో గత 8 సంవత్సరాలు పాటు వరుసగా ఒకటి, రెండు స్థానాల్లోనే ఉండేదని హరీశ్‌రావు గుర్తుచేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో పదో తరగతి పరీక్షా ఫలితాల్లో సిద్దిపేట జిల్లా 24వ స్థానానికి పడిపోయిందని అన్నారు. ఇది చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

విద్యార్థులు మంచి పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని హరీశ్‌రావు సూచించారు. విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. విద్యార్థులు సోషల్‌మీడియా, వాట్సాప్‌నకు దూరంగా ఉండాలన్నారు. తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు.

# 27న నల్గొండ ఎన్జీ కాలేజీ వ్యవస్థాపక దినోత్సవం.. టాపర్స్‌కు గోల్డ్ మెడల్స్ బహూకరణ




నల్గొండ, జులై 18:నల్లగొండలోని నాగార్జున ప్రభుత్వ కళాశాల (ఎన్జీ) వ్యవస్థాపక దినోత్సవం, టాపర్స్‌కు గోల్డ్ మెడల్ పంపిణీ ఈ నెల 27న నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ తెలిపారు. శుక్రవారం కళాశాలలోని తన చాంబర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. కళాశాలలోని 27 యూజీ, 6 పీజీ కోర్సుల్లో 4 వేల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నట్లు తెలిపారు. కళాశాలలో చదివి ఆయా కోర్సులో టాపర్స్‌గా నిలిచిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ పంపిణీని కళాశాల పూర్వ విద్యార్థులు, దాతల సహకారంతో 2021-2025 బ్యాచ్ వరకు మొత్తం 83 మంది విద్యార్థులకు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. ఎవరైనా దాతలు బంగారు పతకాల పంపిణీకి ముందుకు వచ్చి రూ.1.5 లక్షలు డిపాజిట్ చేస్తే దానిపై వచ్చే వడ్డీతో ప్రతి ఏడాది వారు సూచించిన పేరుతో విద్యార్థులకు గోల్డ్ మెడల్ బహూకరించనున్నట్లు చెప్పారు. ఈ నెల 27న ఉదయం 10 గంటలకు కళాశాలలో నిర్వహించే వ్యవస్థాపక దినోత్సవం, గోల్డ్ మెడల్ పంపిణీనికి ముఖ్య అతిథిగా మహాత్మాగాంధీ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అల్వాల రవి, గౌరవ అతిథులుగా తెలంగాణ కళాశాల విద్యా సంయుక్త సంచాలకులు ప్రొఫెసర్ డీఎస్ ఆర్ రాజేంద్రసింగ్, ప్రొఫెసర్ పి.బాలబాస్కర్, ఎంజీయూ సీఓఈ డాక్టర్ జి.ఉపేందర్‌రెడ్డి, తెలంగాణ కళాశాల విద్య విశ్రాంత ఆర్‌జేడీ ప్రొ. జి.యాదగిరి తదితరులు హాజరువుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో కళాశాల సీఓఈ డాక్టర్ బి.నాగరాజు, తెలుగు విభాగం సీనియర్ అధ్యాపకులు వెల్దండ శ్రీదర్ పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్ కార్డుల జారీకై టాస్కా డిమాండ్

## - వయోజనులలో ఆందోళన వ్యక్తం అవుతుందని జిల్లా టాస్కా కార్యదర్శి ఎర్రగుంట వెంకటేశం

యాదగిరిగుట్ట జూలై 18: చట్టం ప్రకారం అరవై ఏళ్లు పూర్తి చేసుకుని దరఖాస్తు చేసుకున్న ప్రతి వయోవృద్ధునికి తక్షణమే సీనియర్ సిటిజన్స్ గుర్తింపు కార్డులు జారీ చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా టాస్కా ( తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ )ప్రధాన కార్యదర్శి ఎర్రగుంట వెంకటేశం విజ్ఞప్తి చేశారు. కార్డుల నిలిపివేత వలన ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఎందుకు కార్డుల జారీని నిలుపుదల చేయవలసి వచ్చిందో ఎవరికి తెలియటం లేదని ఆయన అన్నారు. వికలాంగులు సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ కమిషనర్ ఉత్తరువు ( వికలాంగులు మరియు సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ హైదరాబాద్ కమిషనర్ ఉత్తరువు నెంబర్ ( సి1/ 2347/2008, తేదీ 9- 4- 2008 ) మేరకు జిల్లా సంక్షేమ శాఖ ఈ కార్డులను జారీ చేయవలసి ఉంటుందని ఆయన అన్నారు. ప్రభుత్వ గుర్తింపు కార్డుల వల్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు పరుస్తున్న సంక్షేమ పథకాల తో పాటు రాయితీలు వృద్ధులకు లభిస్తాయని ఆయన అన్నారు .అకారణంగా కార్డుల నిలుపువేతతో అన్ని గ్రామాల వయోజనులలో తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతుందన్నారు. వెంటనే గుర్తింపు కార్డులు జారీ చేయాలని ఎర్రగుంట వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఈ నౌక కేవలం సాంకేతిక ఆస్తి మాత్రమే కాదు, కీలకమైన కార్యాచరణకు దోహదపడుతుంది: నావికాదళ ప్రధానాధికారి

న్యూఢిల్లీ, జులై 18:స్వదేశీంగా రూపొందించబడిన మరియు నిర్మించిన మొట్టమొదటి డైవింగ్ సపోర్ట్ వెసెల్ అయిన ఎటూ నిస్టార్, జూలై 18, 2025న విశాఖపట్నంలో రక్ష రాజ్య మంత్రి శ్రీ సంజయ్ సేథ్ సమక్షంలో భారత నావికాదళంలోకి ప్రవేశపెట్టబడింది. హిందూస్తాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ నిర్మిస్తున్న రెండు డైవింగ్ సపోర్ట్ వెసెల్‌లలో మొదటిది అయిన ఈ నౌక, సంక్లిష్టమైన డీప్ సీ సంతృప్త డైవింగ్ మరియు రెస్క్యూ ఆపరేషన్లను చేపట్టడానికి రూపొందించబడింది - ప్రపంచవ్యాప్తంగా ఎంపిక చేసిన నావికాదళాలు కలిగి ఉన్న సామర్థ్యం.

రక్షణ రాజ్య మంత్రి తన ప్రసంగంలో, స్వదేశీ పరిష్కారాలు మరియు వినూత్న సాంకేతిక పరిజ్ఞానాల ద్వారా యుద్ధనౌకలలో స్వదేశీ కంటెంట్‌ను స్థిరంగా పెంచడంలో భారత నావికాదళం మరియు స్వదేశీ నౌకానిర్మాణ పరిశ్రమ నిరంతర కృషిని ప్రశంసించారు. ఎటూ నిస్టార్‌ను ప్రారంభించడం ఈ ప్రాంతంలో 'మొదటి ప్రతిస్పందనదారు' మరియు 'ప్రాధాన్య భద్రతా భాగస్వామి'గా భారత నావికాదళం పాత్రను దృఢంగా బలోపేతం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. స్వదేశీ నౌకానిర్మాణ పరిశ్రమ ప్రభుత్వ 'ఆత్మనిర్భర్ భారత్' ప్రచారానికి మూలస్తంభాలలో ఒకటి. ప్రస్తుతం, పైప్‌లైన్‌లో ఉన్న 57 కొత్త యుద్ధనౌకలన్నీ స్వదేశీంగా నిర్మించబడుతున్నాయి.

శ్రీ సంజయ్ సేథ్ సాయుధ దళాల సామర్థ్యాలపై విశ్వాసం వ్యక్తం చేశారు, భారతదేశం తన ప్రత్యర్థుల నుండి ఎలాంటి దురదృష్టాన్ని ఎదుర్కోవడానికి కట్టుబడి మరియు దృఢంగా ఉందని పేర్కొన్నారు. ఎటూ నిస్టార్‌ను ప్రవేశపెట్టడం ఒక సాంకేతిక ముందడుగు మరియు భవిష్యత్ సిద్ధంగా ఉన్న దళాన్ని నిరిఈ సందర్భంగా మాట్లాడుతూ, నావికాదళ ప్రధానాధికారి అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠి ఐఎన్ఎస్ నిస్టార్‌ను కేవలం సాంకేతిక ఆస్తి మాత్రమే కాదు, కీలకమైన కార్యాచరణ సహాయకుడు అని అభివర్ణించారు. "నిస్టార్ భారత



నావికాదళంతో పాటు మా ప్రాంతీయ భాగస్వాములకు కీలకమైన జలాంతర్గామి రెస్క్యూ సహాయాన్ని అందిస్తుంది. ఇది భారతదేశం ఈ ప్రాంతంలో 'ప్రాధాన్యత గల జలాంతర్గామి రెస్క్యూ భాగస్వామి'గా ఎదగడానికి వీలు కల్పిస్తుంది. నిస్టార్‌ను ప్రారంభించడం మా సముద్ర పారిశ్రామిక స్థావరం యొక్క పెరుగుతున్న సామర్థ్యం మరియు పరిపక్వతకు నిదర్శనం మరియు ఆత్మనిర్భర్ భారత్‌కు మరో ప్రకాశవంతమైన ఉదాహరణ" అని ఆయన అన్నారు.

ఐఎన్ఎస్ నిస్టార్ రిమోట్లీ ఆపరేటెడ్ వెహికల్స్, సెల్ఫ్-ప్రొపెల్డ్ హైపర్‌బారిక్ లైఫ్ బోట్, డైవింగ్ కంప్రెషన్ చాంబర్స్ వంటి అత్యాధునిక డైవింగ్ పరికరాలతో అమర్చబడి ఉంది. ఇది 300 మీటర్ల లోతు వరకు డైవింగ్ మరియు సాల్వేజ్ కార్యకలాపాలను చేపట్టగలదు. ఉపరితలం క్రింద ఉన్న ఆపదలో ఉన్న డైవ్ చేయబడిన జలాంతర్గామి నుండి సిబ్బందిని రక్షించడానికి మరియు తరలించడానికి లోతైన మునిగిపోయే రెస్క్యూ నౌకకు ఇది 'మదర్ షిప్'గా కూడా ఉపయోగపడుతుంది.

10,000 టన్నుల కంటే ఎక్కువ స్థానభ్రంశంతో 118 మీటర్ల ఓడను ప్రారంభించడం, అండర్ వాటర్ డొమైన్‌లో తన సముద్ర సామర్థ్యాలను నిరంతరం బలోపేతం చేయాలనే భారత నావికాదళం యొక్క సంకల్పాన్ని సమర్థిస్తుంది. 120 ఓఓఇల భాగస్వామ్యంతో మరియు 80% కంటే ఎక్కువ స్వదేశీ కంటెంట్‌ను కలుపుకుని, ఎటూ నిస్టార్ అంతర్జాతీయ ప్రమాణాలకు సమానంగా సంక్లిష్టమైన నౌకలను నిర్మించగల భారతదేశ సామర్థ్యానికి ఒక ప్రకటన.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీనియర్ నావికాదళ అధికారులు, ప్రముఖ పౌర ప్రముఖులు, పూర్వ నిస్టార్ సిబ్బంది మరియు హిందూస్తాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ ప్రతినిధులు పాల్గొన్నారు

# వికసిత్ భారత్ ఏ 2047 కోసం ప్రపంచ స్థాయి రోడ్డు మరియు రవాణా మౌలిక సదుపాయాలను నిర్మించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: సహాయ మంత్రి శ్రీ హర్ష్ మల్హోత్రా

న్యూఢిల్లీ, జులై 18:కార్పొరేట్ వ్యవహారాలు మరియు రోడ్డు, రవాణా ఉ రహదారుల సహాయ మంత్రి శ్రీ హర్ష్ మల్హోత్రా ఈరోజు ఢిల్లీలో జరిగిన రోడ్డు మరియు రహదారుల సదస్సులో ప్రసంగించారు.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ దార్శనిక నాయకత్వంలో మరియు శ్రీ నితిన్ గడ్కరీ మార్గదర్శకత్వంలో, ప్రజలను అనుసంధానించే, ఆర్థిక వృద్ధిని నడిపించే మరియు అందరికీ భద్రత మరియు స్థిరత్వాన్ని నిర్ధారించే ప్రపంచ స్థాయి రోడ్డు మరియు రవాణా మౌలిక సదుపాయాలను నిర్మించడానికి ఓనీఖీఱ కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు.

గత 11 సంవత్సరాలుగా, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ జీ దార్శనికతను వాస్తవికతగా మార్చడానికి మంత్రిత్వ శాఖ అవిశ్రాంతంగా కృషి చేసిందని శ్రీ మల్హోత్రా పేర్కొన్నారు - నగరాలను అనుసంధానించడం, సమాజాలను శక్తివంతం చేయడం మరియు అపూర్వమైన వేగం మరియు స్థాయి హైవే నిర్మాణం ద్వారా అభివృద్ధిని వేగవంతం చేయడం.

ఈ ఆధునిక హైవేలు కేవలం రోడ్లు మాత్రమే కాదని, అవి ప్రజలను, పరిశ్రమలను మరియు అవకాశాలను అనుసంధానించే పురోగతికి జీవనాధారాలు అని మరియు నెట్‌వర్క్‌ను విస్తరించడం ద్వారా, ప్రభుత్వం ప్రయాణ అనుభవాన్ని పునర్నిర్వచించిందని - ఇది ప్రతి పౌరుడికి వేగంగా, సురక్షితంగా మరియు గణనీయంగా మరింత సౌకర్యవంతంగా ఉంటుందని మంత్రి పేర్కొన్నారు.

2014లో 91,000 కి.మీ.లుగా ఉన్న జాతీయ రహదారి నెట్‌వర్క్ నేడు 1.46 లక్షల కి.మీ.లకు విస్తరించిందని, ఇది ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద రహదారి నెట్‌వర్క్‌గా నిలిచిందని శ్రీ మల్హోత్రా పేర్కొన్నారు.

2013?14 మరియు 2024?25 మధ్య ప్రభుత్వం రోడ్డు మౌలిక సదుపాయాలపై ఖర్చు 6.4 రెట్లు పెరిగిందని, రోడ్డు రవాణా మరియు రహదారులకు బడ్జెట్ కేటాయింపు 2014 నుండి 2023?24 వరకు 57% పెరిగిందని మంత్రి ఉటంకించారు, ఇది కనెక్టివిటీ, మొబిలిటీ మరియు ఆర్థిక వృద్ధికి ప్రభుత్వం యొక్క అచంచలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

ఇటీవలి సంవత్సరాలలో రోడ్డు మౌలిక సదుపాయాలు 45 కోట్ల మానవ-రోజుల ప్రత్యక్ష ఉపాధిని, 57 కోట్ల మానవ-రోజుల పరోక్ష ఉపాధిని మరియు 532 కోట్ల మానవ-రోజుల ప్రేరేపిత ఉపాధిని సృష్టించాయని మంత్రి పేర్కొన్నారు, ఇది వివిధ రంగాలలో ఉద్యోగ సృష్టిపై మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల గణనీయమైన ప్రభావాన్ని ప్రదర్శిస్తుంది.

గత దశాబ్దంలో ఈశాన్య ప్రాంతం (ఔఇఖీ)లో 10000 కిలోమీటర్లకు పైగా జాతీయ రహదారులు (ఔఊలు) నిర్మించబడ్డాయి, ఇది ఈ ప్రాంతం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీకి ఉన్న నిబద్ధతను ప్రదర్శిస్తుందని కూడా శ్రీ మల్హోత్రా పేర్కొన్నారు.

# లిక్కర్ స్కామ్.. మాజీ సీఎం ఇంట్లో ఈడీ సోదాలు

హైదరాబాద్, జులై 18: చత్తీస్‌ఘఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేశ్ భగల్ ఇంట్లో ఇవాళ ఈడీ అధికారులు తనిఖీలు నిర్వమించారు. భూపేశ్ భగల్ కుమారుడు చైతన్య భగల్‌తో లింకున్న లిక్కర్ స్కామ్‌లో ఆ సోదాలు జరిగాయి. లిక్కర్ స్కామ్ ద్వారా వచ్చిన సొమ్మును చైతన్య భగేల్ మనీ ల్యాండరింగ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో దుర్గ్ జిల్లాలోని బిలాయి పట్టణంలో ఉన్న భగేల్ ఇంటికి ఈడీ అధికారులు వెళ్లారు. భూపేశ్, చైతన్య భగల్ ఇద్దరూ ఒకే చోట ఉంటున్నారు. అయితే లిక్కర్ స్కామ్‌తో లింకున్న చైతన్య భగల్ కోసం మాత్రమే ఆ ఇంటికి వెళ్లినట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. ఇవాళ ఉదయం భారీ స్థాయిలో మాజీ సీఎం ఇంటి ముందు పోలీసులు ఉన్నారు. మార్చి 10వ తేదీన కూడా చైతన్య భగల్ ఇంట్లో ఈడీ అధికారులు సోదాలు చేపట్టారు.

ఈడీ తనిఖీలను వ్యతిరేకిస్తూ భూపేశ్ భగల్ తన ట్విట్టర్‌లో ఇవాళ ఓ పోస్టు పెట్టారు. ఇవాళ అసెంబ్లీ సమావేశాలకు చివరి రోజు అని, రాయ్‌ఘఢ్ జిల్లాలోని తామ్నార్ తహిసిల్‌లో అదానీ గ్రూపు బొగ్గు గని కోసం చెట్లను నరికివేస్తున్నారని, ఆ అంశాన్ని ప్రస్తావిస్తామన్న నెపంతో ఈడీని తన ఇంటికి పంపినట్లు తన ట్వీట్‌లో భూపేశ్ ఆరోపించారు. లిక్కర్ స్కామ్ వల్ల రాష్ట్ర ఆదాయానికి భారీగా గండి పడిందని, లిక్కర్ సిండికేట్ నడిపిన వారికి సుమారు 2100 కోట్ల లాభం ముట్టినట్లు ఆరోపలు ఉన్నాయి. ఈ కేసులో ఇప్పటికే ఈడీ పలువుర్ని అరెస్టు చేసింది. అరెస్టు అయిన వారిలో మాజీ మంత్రి కవాసి లక్మాతో పాటు కొందరు నేతలు, ప్రభుత్వ అధికారులు ఉన్నారు. 2019 నుంచి 2022 మధ్య మద్యం కుంభకోణం జరిగినట్లు ఈడీ ఆరోపిస్తున్నది. ఆ సమయంలో భగేల్ ప్రభుత్వం ఉన్నది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా సుమారు 205 ఆస్తులను ఈడీ అటాక్ చేసింది.

# కన్నుల పండువగా కన్యకా పరమేశ్వరి అమ్మవారికి గంగా జలాభిషేకం..



నిజామాబాద్, జులై 18: నయనానందకరంగా శాకాంబరి అలంకరణలో వాసవీ కన్యకా పరమేశ్వరి మాతకు వైభవంగా జలాభిషేకాలు చేశారు. నిజామాబాద్ నగరంలోని గంజి ప్రాంతంలో గల కన్యకా పరమేశ్వరి ఆలయంలో నూతన ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా వేడుకలు జరుపుకున్నారు.

శుక్రవారం ఉదయం నగరంలోని శంభుని గుడి నుంచి గంగా జలాలతో సుహాసినీలు కన్యకా పరమేశ్వరి ఆలయం వరకు ఊరేగింపుగా వచ్చా రు. నగరంలోని ప్రధాన వీధుల గుండా వాసవి మాతాకీ జై అంటూ నినాదాలతో ఆ ప్రాంతమంతా మారుమోగింది. అమ్మవారికి గంగాజలాలతో అభిషేకం చేసిన అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక కుంకుమార్చనలలో సుహాసినీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# క్వాంటమ్ వ్యాలీతో యువతకు ఉజ్వల భవిష్యత్తు : ఎంపీ కేశినేని శివనాథ్




అమరావతి, జులై 18:శ ముఖచిత్రమే మారబోతోందని, దీంతో యువతకు ఉజ్వల భవిష్యత్తు సొంతమవుతుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) , కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని పీబీ సిద్ధార్థ ఆర్ట్స్, సైన్స్ కళాశాలలో మెగా జాబ్ మేళాను ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు, కలెక్టర్ డా.జి.లక్ష్మీశ.. కళాశాల ప్రిన్సిపల్ డా.ఎం.రమేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. జాబ్‌మేళాలో 35కు పైగా సంస్థలు పాల్గొన్నాయి. ఎస్ఎస్‌సీ, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, ఏదైనా డిగ్రీ, బీటెక్, పీజీ విద్యార్హతలతో ఉద్యోగాలు ఇచ్చేందుకు సంస్థలు ఇంటర్వ్యూలు నిర్వహించాయి.

ఈ సందర్భంగా కేశినేని చిన్ని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగావకాశాల కల్పనతో పాటు ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త కావాలనే ఉద్దేశంతో ఎస్ఈఈడీఏపీ ద్వారా పెద్దఎత్తున నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉచితంగా భోజనం, వసతి కల్పిస్తూ నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రధానమంత్రి పిలుపునిచ్చిన వికసిత్ భారత్, ముఖ్యమంత్రి నేతృత్వంలోని స్వర్ణాంధ్రకు యువతే రథసారథులు అని, ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటూ ప్రతిఒక్కరూ ఎంటర్‌ప్రెన్యూర్ దిశగా అడుగులేయాలని సూచించారు.

వైబ్రెంట్ విజయవాడలో ప్రతిభకు కొదవలేదు..

వైబ్రెంట్ విజయవాడలో ప్రతిభకు కొదవలేదని.. అవకాశాలను అందిపుచ్చుకొని యువత కెరీర్ పరంగా ఉన్నత అవకాశాలను చేజిక్కించుకోవలని కలెక్టర్ డా.జి.లక్ష్మీశ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి యువతకు ఉద్యోగావకాశాల కల్పన, నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టిసారించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు, పీబీ సిద్ధార్థ కళాశాల ప్రిన్సిపల్ డా. ఎం.రమేష్, కార్పొరేటర్ సీహెచ్ ఉషారాణి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, జిల్లా ఉపాధికల్పన అధికారి సీహెచ్ మధుభూషన్‌రావు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# గ్రీన్ హైడ్రోజన్‌పై పరిశోధనలు చేయండి

## -విద్యుత సంస్థలకు చంద్రబాబు పిలుపు

అమరావతి, జులై 18:బగ్లోబల్ వార్మింగ్ నేపథ్యంలో గ్రీన్ హైడ్రోజన్



ప్రాధాన్యత పెరిగిందని , దీనిపై పరిశోధనలు చేయాలని విద్యుత్ తయారీ సంస్థలకు పిలుపు ఇచ్చారు ఎపి సిఎం చంద్రబాబు .. అమరావతి ఎస్ ఆర్ ఎం యూనివర్సిటీలో నేడు జరిగిన గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో వివిధ కంపెనీల సీఈవోలతో సీఎం చం సమావేశం అయ్యారు. ఈ సదస్సులో గ్రీన్ హైడ్రోజన్ ప్రాధాన్యం, ప్రస్తుతం ఉన్న అవసరాలకు అనుగుణంగా గ్రీన్ హైడ్రోజన్‌తో విద్యుత్తు ఉత్పత్తికి ఉన్న అవకాశాల గురించి వారితో చర్చించారు. ఈ సదస్సుకు కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్, సీఎస్ విజయానంద్, ఇంధన రంగానికి చెందిన వివిధ కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, ఏపిని హైడ్రోజన్ వ్యాలీగా మారాలని నిర్ణయించామని.. అందుకు అవసరమైన టెక్నాలజీ మీరు తీసుకురావాలని హాజరైన వివిధ సంస్థల ప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. దేశంలో విద్యుత్ సంస్కరణలని తొలిసారి ప్రారంభించానని చెప్పారు. దాని ఫలితంగా తాను అధికారం కోల్పోయానని గుర్తు చేశారు.. అయినా తాను ఎన్నడూ సంస్కరణలను ఆపలేదన్నారు చంద్రబాబు ..

తాను మీ ఆలోచనలు వినటానికి, ఆవిష్కరణల గురించి తెలుసుకోవడానికి ఇక్కడకు వచ్చానని చెప్పారు . . ఎనర్జీ తయారీ ఖర్చును ఎలా తగ్గించాలని ఆలోచిస్తున్నామని అంటూ . రెండు రోజులు పాటు మీరు ఇక్కడ ఉంటారు. తక్కువ ఖర్చుతో హరిత విద్యుత్ తయారీ, స్టోరేజ్‌పై దృష్టి సారించాలని కోరారు. గ్లోబల్ వార్మింగ్ నేపథ్యంలో గ్రీన్ హైడ్రోజన్ ప్రాధాన్యం పెరిగిందని అంటూ దీనిపై . విద్యుత్ తయారీ సంస్థలు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఏపీ ఇలాంటి పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్ర బిందువు కావాలని అభిలషించారు. కేంద్రం కూడా గ్రీన్ హైడ్రోజన్‌కు అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. 500 గిగావాట్ల హరిత విద్యుత్ తయారీ చేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ లక్ష్యంగా నిర్దేశించారని పేర్కొన్నారు. నీతి అయోగ్ కూడా దీనిపై దృష్టి సారించిందన్నారు. మీ అందరికీ బెస్ట్ ప్లేస్ ఏపిలోనే ఉందని అంటూ కాబట్టి మీరు అందరూ ఎపిలో పెట్టుబడులు , పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకు రావాలి' అని సీఎం చంద్రబాబు ఆహ్వానించారు.

# కొమురవెల్లి మల్లన్న ఆలయానికి లాకర్లు అందజేసిన ఎస్‌బీఐ

మెదక్, జులై 18: కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి ఆలయానికి ఎస్‌బీఐ కొమురవెల్లి శాఖ అధికారులు రూ.1లక్ష50వేల విలువైన లాకర్లను శుక్రవారం అందజేశారు.

ఈ సందర్భంగా ఆలయ ఈవో అన్నపూర్ణ మాట్లాడుతూ.. భక్తుల వసతుల కోసం చేపడుతున్న కార్యక్రమాలకు అన్నివర్గాల ప్రజలు సహకరించాలని కోరారు.

ముఖ్యంగా 100 కాటేజీల నిర్మాణాలకు దాతలు విరాళాలు అందిస్తున్నారని, మరింత మంది దాతలు ముందుకు రావాలన్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ జి.భువనేశ్వరి, ఆలయ ప్రధానార్చకులు మహాదేవుని మల్లికార్జున్, సిద్దిపేట రీజినల్ మేనేజర్ కె.మారుతి, జోనల్ అధికారి క్రాంతి కుమార్, కొమురవెల్లి బ్రాంచి మేనేజర్ అర్జున్, ఏఈవో బుద్ది శ్రీనివాస్, పర్యవేక్షకులు సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# కమ్యూనిటీ కాంట్రాక్ట్.. పలు వాహనాలు సీజ్



మంచిర్యాల జులై 18: మంచిర్యాల జిల్లా చెన్నూర్ మండలం పొక్కూర్ గ్రామంలో ఈరోజు వేకువజామున సీఐ దేవేందర్ రావు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది కమ్యూనిటీ కాంట్రాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో సరైన ధ్రువ పత్రాలు లేని 50 బైక్ లు, రెండు ఆటోలు, 20 లీటర్ల నాటుసారా, 1000 లీటర్ల గుండుంబా తయారీకి సిద్ధంగా ఉన్న బెల్లం పానకం స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సుబ్బారావు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం.. స్పాట్ లో నలుగురు దుర్మరణం



ఇబ్రహీంపట్నం, జులై 18: ఔటర్ రింగ్ రోడ్డు పై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఔటర్ పై ఆగి ఉన్న లారీ ని వేగంగా వస్తున్న కారు వెనుక నుండి ఢీకొట్టింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు వ్యక్తుల్లో నలుగురు అక్కడికక్కడే మృత్యువాత పడగా , మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు.

ఈ విషాద ఘటన ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఔటర్ ఎగ్జిట్ 12 సమీపంలో ఇవాళ తెల్లవారు జామున 3.30 ప్రాంతంలో చోటు చేకుంది.

మృతులు మొయినాబాద్ లోని గ్రీన్ వ్యాలి రిసార్ట్ లో పనిచేస్తున్నట్లు తెలిసింది. యాదాద్రి వెళ్లి తిరుగు ప్రయాణంలో విషాదం చోటుచేసుకుంది. మృతులు మహబూబ్ నగర్ కు చెందిన చందులాల్ (29) డ్రైవర్, గుగులోతు జనార్దన్ (50),మొయినాబాద్ కు చెందిన బాలరాజు (40), శ్రీకాకుళం చెందిన భాస్కర్ రావులుగా గుర్తించారు. తీవ్రంగా గాయపడిన వ్యక్తిని నగరంలోని ప్రైవేట్ అస్పుటల్ కు తరలించారు. మృతదేహాలను ఇబ్రహీంపట్నం ప్రభుత్వ అస్పత్రి మార్చురీకి తరలించారు. ప్రమాదం పై ఆదిభట్ల పోలీసులు అరతీస్తున్నారు.

# టిడిపికి అశోక్ గజపతి రాజు రాజీనామా

విశాఖపట్నం, జులై 18: గోవా గవర్నర్‌గా అశోక్ గజపతిరాజు నియమితులైన నేపథ్యంలో తెలుగు దేశం పార్టీ సభ్యత్వానికి, పోలిట్ బ్యూరో సభ్యత్వానికి ఆయన రాజీనామా చేశారు. అనంతరం అధికారికంగా టీడీపీ హై కమాండ్‌కి ఈ లేఖను పంపించారు. ఈ సందర్భంగా అశోక్ గజపతిరాజు భావోద్వేగానికి గురయ్యారు. పార్టీని వీడుతున్నందుకు బాధగా ఉందని, ఇన్నేళ్లు పార్టీలో ఉన్నానని ఉద్ఘాటించారు. పార్టీతో, నేతలతో ఉన్న మధుర క్షణాలని ఆయన గుర్తుకు తెచ్చుకున్నారు. చంద్రబాబు అన్ని విధాలుగా తనకు న్యాయం చేశారని చెప్పుకొచ్చారు. పసుపు శుభసూచకమని, పసుపుని నమ్ముకున్న వారు ఎవరైనా బాగుంటారని తెలిపారు. తాను ఇన్నేళ్లు ఇలా ఉన్నానంటే కారణం ఈ భగవంతుడేనని అశోక్ గజపతిరాజు పేర్కొన్నారు.

కాగా, సింహాచలం అప్పన్న స్వామిని కుటుంబ సమేతంగా ఆయన దర్శించుకున్నారు. ఆయనకు పూర్ణకుంభంతో అర్చక స్వాములు, ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. ఆలయం వద్ద అశోక్ గజపతిరాజును శాలువాతో మాజీమంత్రి అవంతి శ్రీనివాస్ సత్కరించారు. ఈ సందర్భంగా పార్టీకి అశోక్ గజపతిరాజు ఎంతగానో సేవలు అందించారని నేతలు కొనియాడారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఎంతో కృషి చేశారని నేతలు ప్రశంసల వర్షం కురిపించారు.

# రైతులకు యూరియా కష్టాలు : ఆవునూరి మధు

ఖమ్మం, జులై 18: రైతులకు ఏర్పడిన యూరియా సమస్యను నివారించాలని, రైతులందరికీ ప్రభుత్వమే యూరియా సరిపడా సరఫరా చేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కామ్రేడ్ ఆవునూరి మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రైటర్ బస్తీలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పంటకాలం మొదలై విత్తనాలు వేసుకున్న రైతులకు యూరియా సరిగ్గా అందక పోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. కుటుంబంతో సహా తెల్లవారుజాము నుంచి యూరియా కోసం క్యూలైన్లలో రాత్రి 10 గంటల వరకు నిలబడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. సరిపడా యూరియా ప్రభుత్వం అందించకపోవడంతో రైతుల పంటలు మొత్తం నష్టపోయే పరిస్థితి ఉందన్నారు.

యూరియా సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వమే యూరియాని రైతులకి సరిపడా సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 21న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చలో కలెక్టరేట్ కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టనున్నట్టు తెలిపారు.






# భార్య, పిల్లలను చంపి.. భర్త ఆత్మహత్యాయత్నం !

తిరుపతి, జులై 18: భార్య, పిల్లలను చంపి.. భర్త ఆత్మహత్యాయత్నం చేసుకున్న ఘటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి జిల్లాలో చోటుచేసుకుంది. జిల్లాలోని పాకాల మండలం మద్దినాయినిపల్లె లో దారుణ ఘటన జరిగింది. గిరి అనే వ్యక్తి తన కుటుంబాన్ని ఘోరంగా హతమార్చిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. అనుమానాస్పద స్థితిలో అతడు తన భార్యను, ఇద్దరు కుమార్తెలను బావిలో తోసేసి హతమార్చాడు.

ఈ సంఘటన మండలంలో తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. కుటుంబ కలహాలే దీనికి కారణంగా భావిస్తున్నారు. భార్యను, ఇద్దరు పసిబిడ్డలను బావిలోకి తోసిన గిరి, అనంతరం తన గొంతు కోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు గమనించి అతడిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

గిరి కుటుంబంలో కలహాలు కొనసాగుతున్నట్లు అనుమానిస్తున్నారు. అందుకే ఈ ఘాతుకానికి పాల్పడినట్లు పోలీసులు భావిస్తున్నారు. అతడి భార్యతో కొన్ని రోజులుగా గొడవలు జరుగుతున్నట్లు తెలిసినప్పటికీ.. ఇటువంటి ప్రాణహానికి దిగతాడని ఎవరు ఊహించలేకపోయామని గ్రామ ప్రజలు అంటున్నారు. గిరి భార్య, కుమార్తెల మృతదేహాలను గ్రామస్తులు బయటకు తీశారు. ఈ ఘటనను చూసిన వారంతా విషాదంలో మునిగిపోయారు. మృతులు గిరి భార్య, ఇద్దరు పిల్లల ప్రాణాలు క్షణాల్లో కోల్పోయారు. గ్రామస్థులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. మృతదేహాలను పోస్టువార్టం కోసం తరలించారు. గిరి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతను కోలుకున్న తరువాత పూర్తి విచారణ చేసి అసలు కారణాలను వెలుగులోకి తీసుకురానున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటన పాకాల మండలంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో తీవ్ర కలకలం రేపింది. మద్దినాయినిపల్లెలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబాన్ని మొత్తం పోగొట్టుకున్న ఘటనపై స్థానికులు తీవ్రంగా స్పందిస్తున్నారు. ఓ తండ్రి చేతిలో కుటుంబం అంతమవడం హృదయవిదారకంగా మారింది.

# పోలీసుల అదుపులో చైన్ స్నాచర్లు



వరంగల్, జులై 18:మహిళ మేడలోంచి చైన్ స్నాచింగ్ చేసి బైక్ పై పారిపోతున్న దొంగలను సీసీఎస్ పోలీసులు అదుపులోకి తీసుకున్న సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది.

వివరాలు ఇలా ఉన్నాయి. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలోని కల్వల గ్రామానికి చెందిన బొడ్డు వెంకటమ్మ శుక్రవారం పొలం పనుల నిమిత్తం బావి దగ్గరికి వెళ్తోంది.

ఈనేపథ్యంలో బైక్ పై వచ్చిన ఇద్దరు దొంగలు ఆమెను అడ్డగించి మెడలోని బంగారు పుస్తెల తాడును లాక్కొని పారిపోయారు. సమాచారం తెలుసుకున్న సీసీఎస్ పోలీసులు ఆలేరు సమీపంలో చైన్ స్నాచింగ్ చేసిన దొంగలను పట్టుకొని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. చైన్ స్నాచింగ్ చేసిన దొంగలను దొంగతనం చేసిన గంట వ్యవధిలో పట్టుకున్న పోలీసులను మండల ప్రజలు అభినందిస్తున్నారు.

# తెలంగాణలో యుపిఐ లావాదేవీలను విస్తరించడానికి ఫినో పేమెంట్స్ బ్యాంక్ యుపిఐ ఐడి "గతి" GATI' ఖాతాను ప్రవేశపెట్టింది

హైదరాబాద్, జులై 18:బ్యాంకింగ్‌ను సులభంగా, సరళంగా మరియు సౌకర్యవంతంగా మారుస్తూ, ఫినో ఫేమెంట్ బ్యాంక్ ఇప్పుడు కొత్త బ్యాంక్ ఖాతా తెరవగానే కస్టమర్లు తక్షణమే లావాదేవీలు చేయగలిగేలా దృష్టి పెట్టింది. ఈ లక్ష్యంతో, ఫినో ఈ రోజు "గతి" అనే కొత్త సేవింగ్స్ అకౌంట్‌ను విడుదల చేసింది, ఇది చాలా భారతీయ భాషల్లో 'వేగం' లేదా 'ఉయప' అనే అర్థం కలిగి ఉంది.

ఈ ప్రోడక్ట్ ప్రత్యేకంగా డిజిటల్ వేదికలను ఉపయోగించి బ్యాంకింగ్ సేవలను ఆర్థికంగా పొందాలనుకునే కస్టమర్ల అవసరాలను తీర్చడానికి రూపొందించబడింది. భారత్‌లో డిజిటలైజేషన్ వేగంగా వ్యాపిస్తున్న నేపథ్యంలో, ఈ కస్టమర్ సెగ్మెంట్ ఫిజిటల్ (ఫిజికల్ + డిజిటల్) నుండి పూర్తిగా డిజిటల్‌కు మారడానికి సిద్ధంగా ఉంది, ముఖ్యంగా యుపిఐ పెరుగుతున్న స్వీకృతితో.

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి ఉన్న ఫినో బ్యాంక్ యొక్క 31791 మర్చంట్ పాయింట్లలో దేనిలోనైనా గతి సేవింగ్స్ ఖాతాను తెరిచి ప్రయోజనాలను పొందవచ్చు. జీరో బ్యాలెన్స్ గతి ఖాతాను eKYC ప్రామాణీకరణ ద్వారా కేవలం రూ. 100 వన్-టైమ్ ఖాతా ప్రారంభ రుసుముతో తక్షణమే తెరవవచ్చు. వ్యాపారి సహాయంతో వారు తక్షణ లావాదేవీలను అనుమతించే యుపిఐ ఐడిని ఆటో-క్రియేట్ చేసే ఫినో మొబైల్ బ్యాంకింగ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇంకా, ఖాతా నిర్వహణ ఛార్జీలు వార్షిక రుసుముకు బదులుగా ప్రతి త్రైమాసికంలో రూ. 50 మాత్రమే విధించబడతాయి, ఇది వినియోగదారులకు సౌకర్యవంతంగా సరసమైనదిగా చేస్తుంది.

ఫినో పేమెంట్ బ్యాంక్ నేషనల్ హెడ్ (చానెల్స్) దర్పణ్ ఆనంద్ చెప్పారు, "వయస్సు సంబంధం లేకుండా, గ్రామీణ ప్రాంతాల్లో స్మార్ట్‌ఫోన్ వినియోగం పెరుగుతుంది, సీనియర్ సిటిజన్లలో కూడా. గతి సేవింగ్స్ అకౌంట్ ప్రవేశపెట్టడం మా వ్యూహాత్మక ఉద్దేశానికి అనుగుణంగా, ఈ కస్టమర్ సెగ్మెంట్‌కు డిజిటల్ బ్యాంకింగ్‌ను మరింత చేరువ చేస్తుంది. రాష్ట్రంలోని మా మర్చంట్‌లు గతి ఖాతాను సులభంగా ఓపెన్ చేయడంలో సహాయం చేస్తారు మరియు వారు తక్షణమే లావాదేవీలకు సిద్ధంగా ఉంటారు. గతి బ్యాంకింగ్‌ను సురక్షితంగా, సులభంగా అనుసరించే గ్రామీణ కస్టమర్లకు మరింత ప్రేరణ ఇస్తుందని మనం విశ్వసిస్తున్నాము."

గతి, ఫినో బ్యాంక్ ముఖ్యంగా యుపిఐ ఉపయోగించే బ్యాంకింగ్ కార్యకలాపాలలో తరచుగా పాల్గొనే కస్టమర్లను లక్ష్యంగా పెట్టుకుంది. వారు 18 ఏళ్లు పైబడినవారు, 12వ తరగతి ఉత్తీర్ణత కలిగినవారు, ఉద్యోగులు లేదా స్వయం ఉపాధి కలిగినవారు, స్మార్ట్‌ఫోన్ కలిగినవారు కావచ్చు. ముఖ్యంగా బ్యాంకింగ్‌కు కొత్తగా చేరిన యువత, మహిళలు, వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల లాభార్థులు మరియు వృద్ధులు. వారు డబ్బు పంపడం లేదా స్వీకరించడం, జీతం, పెన్షన్ పొందడం, మర్చంట్ లేదా బిల్లు చెల్లించడం కోసం వేగవంతమైన బ్యాంకింగ్ సేవలు కోరుకుంటున్నారు.

గతి ఫినో నుంచి గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ బ్యాంకింగ్ వినియోగాన్ని పెంచే ఇన్నోవేటివ్ మరియు ఆర్థికంగా అనుకూలమైన సేవల జాబితాలో చేరింది. ఫినో పే యాప్ ద్వారా కస్టమర్లు ఎప్పుడైనా, ఎక్కడైనా ఇన్సూరెన్స్ కొనుగోలు చేయవచ్చు, డిజిటల్ గోల్డ్ కొనవచ్చు, రిఫరల్ లోన్ల కోసం అప్లై చేయవచ్చు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో స్పష్టమైన ప్రగతి కనిపించేలా అధికారులు కృషి చేయాలి

-జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య.

సంగారెడ్డి జూలై 18(నేటి నిజం ప్రతినిధి) ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణపు పనులు త్వరగా పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య లబ్ధిదారులకు సూచించారు.

శుక్రవారం వట్టిపల్లి మండలం, దేవనూరు గ్రామంలో బేస్మెంట్ లెవెల్ వరకు నిర్మాణ లో వున్నా ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బేస్మెంట్ లెవెల్ వరకు నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసుకునేలా అధికారులు చొరవ చూపాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఎంత త్వరగా పూర్తిచేస్తే అంత త్వరగా బిల్లులు లబ్ధిదారులకు అందిస్తామని తెలిపారు. స్వయం సహాయక బృందాలలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు వడ్డీ లేని రుణాల ద్వారా ఇంటి నిర్మాణానికి సహకారం అందిస్తామని తెలిపారు . క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉన్నాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు . ముఖ్యంగా పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో లబ్దిదారులను నేరుగా కలిసి, వారు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా ప్రోత్సహించాలని, ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తేవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో స్పష్టమైన ప్రగతి కనిపించేలా అధికారులు కృషి చేయాలని అన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నిర్మాణం పనులు పూర్తి చేయడంలో జిల్లాను అగ్రగామి గా నిలపాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ



పాండు , రెవెన్యూ అధికారులు మండలపరిషత్ అధికారులు , సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు .

డిజిటల్ రిసర్వే నిర్వహణ వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.

వట్టిపల్లి మండలం సాహేద్ నగర్ గ్రామంలో డిజిటల్ రిసర్వే కార్యక్రమాన్ని వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

వట్టిపల్లి మండలం, సాహేద్ నగర్ గ్రామంలోజరుగుతున్న డిజిటల్ రిసర్వే కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య పరిశీలించారు.

రైతుల సర్వే నెంబర్ల సమస్యలు పరిష్కరించడానికి డిజిటల్ రిసర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఈ డిజిటల్ రిసర్వే పైలట్ ప్రాజెక్టు గా రాష్ట్రంలో ములుగు, ఖమ్మం ,జగిత్యాల, మహబూబ్ నగర్ , సంగారెడ్డి జిల్లాలను ఎంపిక చేయడం జరిగింది. వాటి లో సంగారెడ్డి జిల్లా, వట్టిపల్లి మండలం, సాహేద్ నగర్ గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు . గ్రామంలోని రైతులతో మాట్లాడారు. భూసమస్యలు ఉంటె డిజిటల్ సర్వే లో పరిష్కరించుకోవచ్చునని తెలిపారు . ఈ కార్యక్రమంలో సర్వ్ ల్యాండ్ రికార్డ్ సహాయ సంచాలకులు ఐ నేష్ , ఆర్ డి ఓ పాండు , రెవెన్యూ అధికారులు మండలపరిషత్ అధికారులు , సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు .

# ఉద్యాన పంటల సాగు విస్తీర్ణ లక్ష్యాలను సాధించాలి : కలెక్టర్ బీఎం సంతోష్

జోగులాంబ గద్వాల, జులై 18: జిల్లాలో ఉద్యాన పంటల సాగు విస్తీర్ణ లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ బీఎం సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో జిల్లా మిషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల ఆదాయం పెరిగేలా ప్రతి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ఆయిల్ పామ్ తోటల పెంపక విస్తీర్ణం పెంచడానికి అధికారులు సమన్వయంతో




పనిచేయాలని అన్నారు. సాగు కోసం రైతులను గుర్తించి అవగాహన కల్పించాలని, సబ్సిడీలు, అంతర పంటల ఆదాయం, డ్రిప్ రాయితీలు తదితర వివరాలను రైతులకు తెలియజేయాలని సూచించారు. విజయవంతమైన రైతులను రోల్ మోడల్‌గా చూపించి, బ్యాంకులు, ఉపాధి హామీ పథకం ద్వారా సహకారం అందించాలని తెలిపారు.

జిల్లాలో సమగ్ర ఉద్యాన అభివృద్ధి మిషన్ పథకం ద్వారా రైతులకు లబ్ధి చేకూరేలా అమలు చేయాలన్నారు. పండ్ల తోటలు, కూరగాయలు, ఆధునిక సాగు పద్ధతులు, కోల్డ్ స్టోరేజ్, ప్రాసెసింగ్ యూనిట్ల వంటి సదుపాయాలను సమర్థవంతంగా అందించాలన్నారు. తెలంగాణ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ ద్వారా తక్కువ నీటితో అధిక దిగుబడికి రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్ పద్ధతులపై ప్రభుత్వం రాయితీలు అందిస్తోందని తెలిపారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అక్బర్ భాష, వ్యవసాయ అధికారి సక్రియా నాయక్, పరిశ్రమల శాఖ జీఎం రామలింగేశ్వర్ గౌడ్,కో ఆపరేటివ్ అధికారి శ్రీనివాసులు, జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ, ఏడీఏ సంగీత లక్ష్మి, ఫారెస్ట్ అధికారి పర్వేజ్ అహ్మద్, పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, గ్రౌండ్ వాటర్ ఆఫీసర్ మోహన్, ఉద్యానవన,వ్యవసాయ శాఖ, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హైటెక్స్‌లో ప్రారంభమైన దీప్ మేళా



హైదరాబాద్, జులై 18: హైటెక్స్ ఎగ్జిబిషన్ (ఊతిబివలీ ఇలీఫ్త్రతిఎతిబితినీని) లో అట్టహాసంగా దీప్ మేళా ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా హాజరైన అమ్మ ఫౌండేషన్ ఛైర్మన్ నందిని మల్లు (ఔజీనిటతినితి ఓజీశ్రీశ్రీబీ) జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీప్ శిఖా మహిళా క్లబ్ ఆధ్వర్యంలో ఈ మూడు రోజుల మేళా జూలై 18 (శుక్రవారం ) నుండి 20 (ఆదివారం ) వరకు హైటెక్స్ ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, హాల్ నం. 3, జరుగుతుంది. దీప్‌శిఖా మహిళా క్లబ్ హైదరాబాద్ (ఊఎటవతీజీఎజీట) కు కేంద్రంగా పనిచేస్తున్న ప్రముఖ మహిళా సేవా సంస్థ. 61ఏళ్లు గా ఈ క్లబ్ సామాజిక సేవలో నిరంతరంగా నిమగ్నమై ఉంది.

మహిళల అభివృద్ధి, బాలబాలికలకు నాణ్యమైన విద్య అందించడమే క్లబ్ లక్ష్యం. 1987నుండి క్లబ్ వారు కన్యా గురుకుల హైస్కూల్ నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం సుమారు 1700మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నారు. క్లబ్ కొత్త అధ్యక్షురాలు ప్రియాంక బహేటీ (ఖతీతిఎజీనిఎజీ ఃజీఫ్త్రవబితి) నాయకత్వంలో దీప్ మేళా కోసం సభ్యులు కార్యాచరణలో నిమగ్నమయ్యారు. గత మూడు దశాబ్దాలుగా నిర్వహిస్తున్న వార్షికంగా మూడురోజుల ఫండ్‌రైజింగ్ ఎగ్జిబిషన్‌గా ఇది ప్రత్యేకతను సంతరించుకుంది.

ఈ మేళా ద్వారా సమాజ సేవా కార్యక్రమాలకు నిధులు సమీకరించి, స్థానిక వ్యాపారులను ప్రోత్సహించడమే ప్రధాన ఉద్దేశం. దీప్‌శిఖా మహిళా క్లబ్ కమిటీ 2025 ? 2026 : అధ్యక్షురాలుగా ప్రియాంక బహేటీ, మాజీ అధ్యక్షురాలు (ఐపిపి ): రాధికా మలాని, ఉపాధ్యక్షురాలు : సంగీతా జైన్, కార్యదర్శి : భావనా సంగీ, కోశాధికారి : మినాక్షి ఖురారియా, సహాయ కార్యదర్శి : శివాని తిబ్రేవాల్, సభ్యురాలు : ఇందిరా డోచానియా, సలహాదారు : ఉషా సంగీ, ఈ దీప్ మేళా 2025 ? షాపింగ్ ప్రియులందరికీ ఒక అద్భుతమైన అవకాశంగా నిలవనుంది.


Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: **BAISA DEVADAS.**
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.